మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 79 | ఆదివారం 16 మార్చి 2025 | బుధవారం 19 మార్చి 2025 | వెల : 2-00

# స్వాగతం సునీతా!

- ఎట్టకేలకు ఐఎస్ఎస్ నుంచి భూమ్మీదికి సునీతా విలియమ్స్!
- మంగళవారం ఉదయం 10.35కు స్పేస్ ఎక్స్ డ్రాగన్‌లో తిరుగుప్రయాణం
- నేడు తెల్లవారుజామున 3.27కు ఫ్లోరిడా సముద్ర జలాల్లో వ్యోమనౌక
- దిగగానే వ్యోమగాములను స్ట్రెచర్‌పై తరలించి.. వైద్యపరీక్షల నిర్వహణ
- ఆరు వారాల రిహ్యాబిలిటేషన్ ప్రోగ్రామ్
- ఎట్టకేలకు భూమికి చేరిన సునీత..

స్వర్ణసాగరం, వాషింగ్టన్

దాదాపు తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక ఎట్టకేలకు భూమికి చేరుకొంది. భారత కాలమానం ప్రకారం.. మార్చి 19వ తేదీ తెల్లవారుజామున 3.27గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ఇది దిగింది. అప్పటికే అక్కడకు చేరుకున్న సహాయ బృందాలు క్రూ డ్రాగన్‌ను వెలికితీశాయి. ల్యాండింగ్ అనంతరం వీరిద్దరిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు.అక్కడ వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే వారికి ఈ వైద్య పరీక్షలు ఎందుకంటే.. అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల కండరాల ద్రవ్యరాశి, ఎముకల సాంద్రత రెండూ తగిపోతాయి. అంతరిక్షంలో ఎముకలకు బరువు ఉండదు. అవి భూమిపై అనుభవించే అదే ఒత్తిళ్లకు లోబడవు కాబట్టి వాటి సాంద్రత తగ్గుతుంది. దీని వల్ల ఎముకలు పెళుసుగా మారి, విరిగిపోయే ప్రమాదం ఉందని వైద్యులు స్పష్టం చేశారు. అలాగే గురుత్వాకర్షణ శక్తి లేకుంటే కండరాలు వేగంగా బలహీనపడతాయి. ఎముకలు భూమిపై కంటే చాలా వేగంగా కాల్షియం వంటి ఖనిజాలను కోల్పోతాయి. దీని ఫలితంగా ఎముకల సాంద్రత, కండరాల బలం తగ్గిపోతాయి. భూమికి తిరిగి వచ్చినప్పుడు ఇవి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయని వైద్యులు ఇప్పటికే వెల్లడించారు. వ్యోమగాములు 6 నెలల కంటే ఎక్కువకాలం అంతరిక్షంలో ఉంటే, వాళ్లు భూమికి తిరిగి వచ్చినప్పుడు బోన్ ఫ్రాక్చర్ రిస్క్‌ను ఎదుర్కుంటారు. అలాగే వాళ్ల ఎముకల సాంద్రత తగ్గడం వల్ల వెన్నునొప్పి తదితర సమస్యలు ఎదురు కావచ్చునని వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఎముకల సాంద్రతను పెంచడం కోసం వాళ్లకు 3 నెలల పాటు సప్లిమెంట్స్ ఇవ్వనున్నారు. మరోవైపు అంతరిక్షంలోకి వెళ్లి.. 8 ఎనిమిది రోజుల్లో తిరిగి వస్తారని అంతా అనుకున్నారు. కానీ వ్యోమ నౌకలో అంతరాయం ఏర్పడడంతో.. 8 నెలల అనంతరం వారు భూమిపై తిరిగి




వచ్చారు. దీంతో అటు సునీతా విలియమ్స్, ఇటు విల్‌మోర్ కుటుంబ సభ్యులు వీరిని కలిసే క్షణాల కోసం ఎదురు చూస్తున్నారు. 2024, జూన్ 5వ తేదీన ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక "స్టార్‌లైనర్"లో సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం ఈ ఇద్దరు వ్యోమగాములు వారం రోజులకే భూమికి చేరుకోవాల్సి ఉంది.అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. దీంతో వారిద్దరు దాదాపు 9 నెలలుగా ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. వారిని తిరిగి భూమ్మీదకు తీసుకొచ్చేందుకు నాసా స్పేస్ ఎక్స్ వ్యోమనౌక క్రూ డ్రాగన్‌ను ఐఎస్ఎస్‌కు పంపించింది. అది ఆదివారం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమైంది. దీంతో సునీతా, విల్మోర్‌ల రాకకు మార్గం సుగమమైన సంగతి తెలిసిందే.



## అశోక్ లేల్యాండ్ బస్సులు
# ఇక ఏపీ నుంచే

- నేడు ప్లాంట్‌ను ప్రారంభించనున్న లోకేశ్
- 'అమరావతి'లో తొలి ఆటోమొబైల్ ప్లాంట్
- మల్లవల్లిలో ఎలక్ట్రికల్, డీజిల్ బస్సులకు అత్యాధునిక బాడీ బిల్డింగ్
- ఏడాదికి 2,400 బస్సుల ఉత్పత్తి సామర్థ్యం

విజయవాడ

రాష్ట్రంలో మరో ప్రఖ్యాత ఆటోమొబైల్ కంపెనీ ప్రారంభం కాబోతోంది. దేశంలోనే రెండో అతిపెద్ద వాహన తయారీ సంస్థ హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేల్యాండ్ ఎలక్ట్రికల్, డీజిల్ బస్సులకు అత్యాధునిక బాడీ బిల్డింగ్ యూనిట్‌ను ఏపీలో ప్రారంభిస్తోంది. భారీ పరిశ్రమల కేటగిరీలో విజయవాడ మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఆ ప్లాంట్‌ను - మిగతా3లో

## అరకు కాఫీకి
# అందలం



- తాజాగా అసెంబ్లీలో కాఫీ స్టాల్ ప్రారంభం
- త్వరలో పార్లమెంట్ హాల్లో ఏర్పాటుకు సన్నాహాలు
- విస్తరిస్తున్న మన్యం కాఫీ ఖ్యాతి
- గిరిజనుల సేంద్రీయ సాగు పద్ధతులే ప్రధాన కారణం
- గతేడాది మన్‌కీ బాత్‌లో అరకు కాఫీ ప్రత్యేకతను ప్రస్తావించిన ప్రధాని మోదీ

స్వర్ణసాగరం పాడేరు

అరకు కాఫీగా ప్రపంచ గుర్తింపు పొందిన మన్యం కాఫీకి మరో అరుదైన ఖ్యాతి లభించింది. రాష్ట్ర అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో దీనిని మంగళవారం అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లాంఛనంగా ప్రారంభించారు. దీంతో గిరిజనులు పండించిన - మిగతా3లో



## ఓటర్ ఐడీతో
# ఆధార్ లింక్

- సీఈసీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శి కీలక భేటీ!
- ఇటీవల నకిలీ ఓటర్ కార్డ్ విషయంలో పార్లమెంట్‌తో పాటు బయట గందరగోళం నెలకొన్నది
- ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తాయి.
- దశాబ్దాల నాటి డూప్లికేట్ ఓటరు ఐడీ నెంబర్స్ సమస్యను రాబోయే మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ

# మా లక్ష్యమిదే..

- వాట్సప్ గవర్నెన్సుపై లోకేష్
- ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నాం
- మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నాం
- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నాం
- ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు



స్వర్ణసాగరం అమరావతి

వాట్సప్ గవర్నెన్స్‌పై ఏపీ శాసనసభలో లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు పౌరసేవలను ఈసేవగా మార్చి ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్థం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించుకున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా - మిగతా3లో

# మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా ఢిల్లీ

- జాబితాలో దక్షిణాది నగరాలు..!
- గతేడాది ఇదే సమయంలో 2023-24 శీతాకాలంలో పీఎం2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది
- ఢిల్లీలో గాలి నాణ్యత గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గా ఉన్నది
- ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గింది
- సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక



# ప్రాజెక్టులో తొలి ఏడాది యాక్షన్ ప్లాన్

- విజయవాడకు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సభ్యులు..
- అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు నిర్దేశించిన కార్యక్రమాల అమలుపై చర్చ
- గత ఏడాది కాలంలో రాజధాని అమరావతిలో చేపట్టిన పనుల పురోగతిపై సీఆర్డీఏ అధికారులు వివరణ
- అమరావతి వాసులు అధికారులకు తమ సమస్యలు చెప్పుకునేందుకు, పరిష్కారం పొందేందుకు ఏర్పాట్లు



ప్రపంచ బ్యాంక్ ఆసియా అభివృద్ధి బ్యాంక్ సభ్యులు మంగళవారం విజయవాడకు తరలివచ్చారు. సీఆర్‌డీఏ అధికారులతో ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సభ్యులు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు నిర్దేశించిన కార్యక్రమాల అమలుపై చర్చ జరిగింది. ప్రాజెక్టులో భాగంగా తొలి ఏడాది యాక్షన్ ప్లాన్ గురించి చర్చ జరిగింది. సీఆర్‌డీఏ కార్యాలయం ఆడిటోరియంలో జరిగిన ఈ సమావేశంలో ఏపీ సీఆర్‌డీఏ అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) అధికారులు కూడా పాల్గొన్నారు ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంలో రాజధాని అమరావతిలో చేపట్టిన పనుల పురోగతిపై సీఆర్డీఏ అధికారులు వివరణ ఇచ్చారు. అలాగే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అమలు చేస్తున్న విధానం గురించి కూడా సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు వివరించారు. అమరావతి ప్రాంతంలో అమలు చేస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, నిర్మాణ కార్యకలాపాలు జరిగే చోట కార్మికుల భద్రతకు అమలు చేస్తున్న కార్యకలాపాల గురించి కూడా తెలియజేశారు. - మిగతా3లో

# మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా ఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీ నగరం మరోసారి మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా నిలిచింది. 2024–25 శీతాకాలంలో (అక్టోబర్ నుంచి జనవరి 31 వరకు) ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 715 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది. ఇది ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే చాలా ఎక్కువగా. శుభవార్త ఏంటంటే.. ఢిల్లీలో గాలి నాణ్యత గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గా ఉన్నది. గతేడాది ఇదే సమయంలో 2023–24 శీతాకాలంలో పీఎం2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది. ఢిల్లీ తర్వాత పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నగరం దేశంలో రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. 2024–25 శీతాకాలంలో పీఎం 2.5 సగటు స్థాయి క్యూబిక్ మీటర్‌కు 65 మైక్రోగ్రాములుగా నమోదైంది. ఢిల్లీతో పోలిస్తే భారీగా తక్కువ ఉన్నది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గిందని.. చెన్నై, హైదరాబాద్‌లో అలాగే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. హైదరాబాద్‌లో పీఎం 2.5 సగటున క్యూబిక్ మీటర్‌కు 52 మైక్రోగ్రాములు, ముంబయిలో 50, బెంగళూరులో 37, చెన్నైలో 36 మైక్రోగ్రాములు ఉన్నట్లుగా నివేదిక తెలిపింది.



అయితే, ఢిల్లీలో కాలుష్యం తగ్గినప్పటికీ పరిస్థితి తీవ్రంగానే ఉందని డేటా పేర్కొంది. కాలుష్యం ఇప్పటికీ ఆరోగ్య ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 15 మైక్రోగ్రాములకు మించకూడదు. ఢిల్లీలో కాలుష్య స్థాయి పదకొండు రెట్లు ఎక్కువగా ఉన్నది. ఢిల్లీతో పాటు ఇతర మెట్రో నగరాల్లో కాలుష్యం తగ్గించడంపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. మొదట వాహనాల కాలుష్యాన్ని నియంత్రించాలని.. ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహించాలని.. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు. పర్యావరణ అనుకూల పరిశ్రమలను స్థాపించేలా చూడాలని చెబుతున్నారు. కర్మాగాల నుంచి వచ్చే పొగపై కఠినమైన నియంత్రణ అవసరమని.. చెత్తను కాల్చడంపై నిషేధం విధించాలని చెబుతున్నారు. వాస్తవానికి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో పెద్ద ఎత్తున చెత్తను కాల్చివేస్తున్న విషయం తెలిసిందే. మొక్కలను నాటడం.. నగరాల్లో పచ్చదనం పెంపుపై దృష్టి సారించడం అవసరమని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు.

# అంతా ఛావా వల్లే..
# అసెంబ్లీలో సీఎం ఫడ్నవిస్ కీలక ప్రకటన

**ముంబై:** నాగపూర్‌లో గత రాత్రి నుంచి నెలకొన్న ఉద్రిక్తతలకు ఒక రకంగా 'ఛావా' సినిమానే కారణమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మొఘలాయి చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలనే డిమాండ్‌తో మొదలైన ఆందోళన కాస్త హింసాత్మకంగా మారడం.. ఆపై నెలకొన్న కర్ఫ్యూ పరిస్థితులపై ఆయన ఇవాళ అసెంబ్లీలో కీలక విషయాలు వెల్లడించారు. ఇక్కడ నేను కేవలం ఒక సినిమాను మాత్రమే తప్పుపట్టాలని అనుకోవడం లేదు. కానీ, ఇలా మాట్లాడక తప్పడం లేదు. శంభాజీ మహారాజ్ చరిత్రను ఛావా చిత్రం ప్రజల ముందు ఉంచింది. అదే సమయంలో పలువురి మనోభావాలు రగిలిపోయాయి. అందుకే ఔరంగజేబు మీద వ్యతిరేకత అంశం ఒక్కసారిగా తెర మీదకు వచ్చింది. అయితే.. ఇదంతా పక్కా ప్రణాళిక బద్ధంగా జరిగిన కుట్ర అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఔరంగజేబు సమాధి తొలగించాలనే డిమాండ్‌తో సోమవారం సాయంత్రం వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ధర్నా చేపట్టాయి. కర్రలతో ఔరంగజేబు నకిలీ సమాధి ఒకదానిని ఏర్పాటు చేసి తగలపెట్టారు. కాసేపటికే మతపరమైన ప్రతులు తగలబెట్టారని ప్రచారం రేగింది. ఇది కాస్త తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాబట్టి ఇందులో కుట్రకోణం కూడా దాగి ఉండొచ్చు అని అన్నారాయన. అయితే చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్నా సహించేది లేదని.. కులం, మతం ఏదైనా సరే ప్రజలు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవాలని సూచించారాయన. అదే సమయంలో ఉద్రిక్తతలకు కారణమయ్యే వాళ్లపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలంతా సమన్వయంతో పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు



సహకరించాలని అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే.. గత రాత్రి నాగ్‌పూర్ లో భారీ ఎత్తున విధ్వంస కాండ జరిగింది. రాళ్లు రువ్వుకుంటూ.. పలు వాహనాలకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు.. పోలీసుపైకి రాళ్లు రువ్వారు. ఈ దాడుల్లో.. కేవలం పోలీసులకే 33 మందికి గాయాలైనట్లు సమాచారం. అయితే సాధారణ పౌరులు ఎంత మంది గాయపడ్డారనేదిపై అక్కడి మీడియా ఛానెల్స్ తలా ఓ ఫిగర్ చెబుతుండడం గమనార్హం. ఇదిలా ఉంటే.. దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన చిత్రంలో లీడ్ రోల్ శంభాజీగా విక్కీ కౌశల్ శంభాజీ భార్య యేసుబాయిగా రష్మిక, ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా తమ ఫెర్‌ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ టైంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఈ చిత్రాన్ని ఆకాశానికి ఎత్తారు. మరాఠా యోధుడు శంభాజీ పోరాటాన్ని, త్యాగాన్ని ఇప్పటి తరానికి తెలియజేసిన ఈ చిత్రం నిజంగా ఓ అద్భుతమంటూ కొనియాడారు.

# 44 ఏళ్ల నాటి దళితుల ఊచకోత కేసు..
# ముగ్గురు నిందితులకు ఉరిశిక్ష విధించిన ప్రత్యేక కోర్టు!

దాదాపు 44 ఏళ్లనాటి దళితుల ఊచకోత కేసులో ఉత్తరప్రదేశ్‌లోని ప్రత్యేక కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. సామూహిక హత్యల కేసులో ముగ్గురు దోషులకు కోర్టు మరణశిక్ష విధించింది. ఇద్దరు దోషులకు ఒక్కొక్కరికి రూ. 2లక్షలు, మరో దోషికి రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. ఫిరోజాబాద్‌లోని జస్రానాలోని దిహులి గ్రామంలో 1981 నవంబర్ 24న జరిగిన 24 మంది దళితుల ఊచకోత కేసులో కోర్టు తీర్పును వెల్లడించింది. ఆ తర్వాత నిందితులను మైన్‌పురి జిల్లా జైలుకు తరలించారు.

**అప్పీల్‌కు అవకాశం..**

ఈ కేసులో నిందితులైన కెప్టెన్ సింగ్, రాంసేవక్, రాంప్‌లను భారీ భద్రత మధ్య మెయిన్‌పురి జిల్లా నుంచి పోలీసులు ఉదయం 11.30 గంటలకు ఏడీజే స్పెషల్ రాబరీ ఇందిరా సింగ్ కోర్టులో హాజరు పరిచారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తరఫున రోహిత్ శుక్లా కోర్టు ఎదుట వాదనలు వినిపించారు. మారణహోమం కేసులో సాక్ష్యాలను పరిశీలించి.. నిందితులకు మరణశిక్ష విధించాలని కోర్టును కోరారు. కేసులో వాదనలు విన్న కోర్టు దోషులుగా తేలిన కెప్టెన్ సింగ్, రాంసేవక్, రాంపాల్‌కు మరణశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. న్యాయమూర్తి తీర్పును ప్రకటించిన తర్వాత ముగ్గురు దోషులు కోర్టులోనే విలపించారు. వారి బంధువులు సైతం కంటతడిపెట్టారు. కోర్టు నిందితులకు 30 రోజుల్లోగా మరణశిక్షకు వ్యతిరేకంగా హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. కోర్టు తీర్పు నేపథ్యంలో 14 రోజుల పాటు దోషులు జైలులోని క్వారంటైన్ బ్యారక్‌లో ఉండనున్నారు. సమయానికి ఆహారం తీసుకుంటున్నారా? నిద్రపోతున్నారా? అని పరిశీలిస్తారు.

**అసలు ఏం జరిగిందంటే..!**

ఫిరోజాబాద్ జిల్లాలోని జస్రానా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని



దిహులి గ్రామంలో 24 మంది దళితులను ఊచకోత కోశారు. ఈ సంఘటన 1981 నవంబర్ 18న సాయంత్రం 6 గంటలకు జరిగింది. దోపిడీ దొంగలు సంతోష్, రాధే ముఠా ఆయుధాలతో దిహులి గ్రామంలోకి ప్రవేశించి.. ఓ కేసులో మహిళల, పిల్లలతో పాటు పలువురిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అంతే కాకుండా దోపిడీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో 24 మంది మరణించారు. ఈ ఘటనపై దిహులికి చెందిన లాయక్ సింగ్ 1981 నవంబర్ 19న జస్రానా పోలీస్ స్టేషన్‌లో దాఖలు చేశారు. రాధేశ్యామ్ అలియాస్ రాధే, సంతోష్ సింగ్‌తో పాటు 20 మందిపై జస్రానా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసు మెయిన్‌పురి నుంచి అలహాబాద్ కోర్టులో కొనసాగింది. 19 అక్టోబర్ 2024న కేసును మళ్లీ మెయిన్‌పురి సెషన్ కోర్టుకు బదిలీ చేశారు. జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు ప్రత్యేక రాబరీ కోర్టులో విచారణ జరిగింది. ఈ ఘటనలో 20 మందిపై కేసు నమోదవగా.. విచారణ సమయంలోనే 13 మంది మరణించారు.

**కేసు వివరాలు..**

మారణం హోమానికి పాల్పడ్డారంటూ గ్యాంగ్ లీడర్ సంతోష్, రాధేశ్యామ్.. ముఠా సభ్యులు కమ్రుద్దీన్, శ్యామ్‌వీర్, కున్వర్‌పాల్, రాజే, భూరా, ప్రమోద్ రాణా, మలా?న్ సింగ్, రవీంద్ర సింగ్, దుర్గ్‌పాల్ సింగ్ కుమారుడు యుధిష్ఠిర్, మాన్సి సింగ్ కుమారుడు యుధిష్ఠిర్, మాన్సి సింగ్ కుమారుడు పంచమ్, లక్ష్మీ, ఇందల్, రుఖ్న్, జ్ఞానచంద్ర అలియాస్ గిన్నా, కప్తాన్ సింగ్, రాంసేవక్, రాంపాల్‌పై కేసు నమోదైంది. లక్ష్మీ, ఇందల్, రుఖ్న్, జ్ఞానచంద్ర అలియాస్ గిన్నా, కప్తాన్ సింగ్, రాంసేవక్, రాంపాల్ తప్ప అందరూ మరణించారు. కోర్టులో డెత్ రిపోర్ట్ సైతం దాఖలైంది. లక్ష్మీ, ఇందల్, రుఖ్న్, గిన్నా ఇప్పటికీ పరారీలో ఉన్నారు. ఈ కేసులో పలువురిని సాక్ష్యులుగా చేర్చారు. ఇందులో కుమార్ ప్రసాద్ సాక్ష్యం కీలకంగా మారింది. ఆయన ప్రత్యక్ష సాక్షిగా ఉన్నారు. మారణహోమంపై ఆయన ఊచకోత, దోపిడీపై సాక్ష్యం అందించారు. ఈ ఘటన 1981 నవంబర్ 18న జరిగింది. దిహులిలో 24 మందిని అదే రోజు రాత్రి జస్రానా కోర్టులో కేసు నమోదైంది. 1982 ఫిబ్రవరి 26 వరకు ప్రధాన నిందితులు రాధే, సంతోష్ సహా 15 మంది నిందితుల అరెస్టు అయ్యారు. 1982 ఫిబ్రవరి 26న కోర్టులో చార్జిషీట్ దాఖలైంది. 1982 మే 13న కోర్టులో నిందితులపై అభియోగాలు మోపారు. 1982 మే 13న హైకోర్టు ఆదేశాల మేరకు కేసు ప్రయాగ్‌రాజ్ సెషన్ కోర్టుకు బదిలీ అయ్యింది. 19 అక్టోబర్ 2024న కేసును మళ్లీ మెయిన్‌పురి సెషన్ కోర్టుకు బదిలీ చేశారు. తాజాగా ముగ్గురు దోషులకు కోర్టు మరణశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది.

## ఆమె క్షేమంగా వస్తే చాలూ.. మాకు పండుగే!



**ఢిల్లీ:** తొమ్మిది నెలలపాటు అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్‌లు ఎట్టకేలకు భూమికి తిరుగు పయనమయ్యారు. వ్యోమగాములంతా సురక్షితంగా భూమ్మీద అడుగు మోపాలని కోట్ల మంది ప్రార్థిస్తున్నారు. అయితే ఒక ఊరు మాత్రం ప్రత్యేకంగా సునీత క్షేమం కోసం పూజలు, హోమాలు చేస్తోంది. ఆమె రాకను ఒక పండుగలా జరిపేందుకు సన్నాహాలు చేస్తోంది. సునీతా విలియమ్స్ భారత సంతతి అనే విషయం తెలిసిందే కదా. గుజరాత్‌లోని మెహసానా జిల్లా ఝులాసన్ ఆమె పూర్వీకుల గ్రామం అక్కడ ఇప్పటికీ ఆమెకు బంధువులు ఉన్నారు. కిందటి ఏడాది.. సునీత అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయినప్పటి నుంచి వాళ్లంతా ఆందోళనతోనే ఉన్నారు. ఆమె క్షేమంగా తిరిగి రావాలని ప్రార్థనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు.. ఆమె తిరిగి వస్తుండడంపై వాళ్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "నా సోదరి సునీతా రాక కోసం మేమంతా ఎంతో ఎదురుచూస్తున్నాం. సునీత తల్లి, సోదరి, సోదరుడుతో సహా ఈ దేశంలోని కుటుంబంలోని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారు. ఆమె సురక్షితంగా కిందకు దిగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. సునీత కోసం దేవాలయాలకు వెళ్లి పూజలు చేశాం. సునీతా కోసం యజ్ఞం నిర్వహిస్తున్నాం" అని ఆమె సోదరుడు దినేశ్ అంటున్నారు. మరోవైపు ఊరు ఊరంతా.. సునీత రాకను చిరస్మరణీయమైన రోజు.. దేశం గర్వించదగిన రోజుగా చెబుతోంది. దీపావళి పండుగలా ఆమె రాకను సంబురంగా జరిపేందుకు సిద్ధం అయ్యింది. సునీతా విలియమ్స్ గతంలో రెండుసార్లు భారత్ పర్యటనకు వచ్చారు. 2007లో తొలిసారి ఇండియాకు వచ్చిన ఆమె.. ఝులాసన్‌తో పాటు సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించారు. తిరిగి 2013లో పర్యటనకు వచ్చి.. కోల్‌కతా, న్యూఢిల్లీతో పాటు తన పూర్వీకుల గ్రామాన్ని సందర్శించారు. ఆ సమయంలో ఝులాసన్ గడ్డకు ఆమె ప్రత్యేకంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే.. కిందటి వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొచ్చేందుకు అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ లోకి వీరు చేరుకున్నారు. ఈ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయి భూమ్మీదకు బయల్దేరింది. స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ ఐఎస్ఎస్‌ను వీడే అన్‌డాకింగ్ దృశ్యాలను ప్రపంచమంతా వీక్షించేందుకు నాసా ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది.

## వ్యోమగామి సునిత విలియమ్స్కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ



**న్యూఢిల్లీ :** దాదాపు 9 నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత సంతతికి చెందిన వ్యోమగామి సునిత విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఈ లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు.సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని.. ఆమె కొన్ని వేల మైళ్ల దూరంలో ఉన్నా.. మన హృదయాలకు దగ్గరగా ఉంటారని మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖేల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు

## ఓటర్ ఐడీతో ఆధార్ లింక్




త్వరలోనే ఓటర్ ఐడీతో ఆధార్‌ను అనుసంధించనున్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి మంగళవారం భేటీ అయ్యారు. ఈ భేటీలోనే ఓటర్ ఐడీ, ఆధార్ అనుసంధానంపై చర్చించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో ఈసీలు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషీ న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవో, ఎన్నికల కమిషన్ సాంకేతిక నిపుణులతో సమావేశం నిర్వహించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 నిబంధనల ప్రకారం.. ఓటర్ ఐడీకార్డును ఆధార్‌తో అనుసంధానంపై చర్చించారు.
భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ, ఎన్నికల కమిషన్ సాంకేతిక నిపుణులు త్వరలో ఈ విషయంలో మరింత చర్చలు జరపాలని నిర్ణయించారు. ఇటీవల నకిలీ ఓటర్ కార్డ్ విషయంలో పార్లమెంట్‌తో పాటు బయట గందరగోళం నెలకొన్నది. ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సైతం ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల ఎన్నికల సంఘం దశాబ్దాల నాటి డూప్లికేట్ ఓటరు ఐడీ నెంబర్స్ సమస్యను రాబోయే మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలోనే ప్రధాన ఎన్నికల కమిషనర్ ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం.

# మా లక్ష్యమిదే..

-మొదటిపేజీ తరువాయి

సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు.

**ఈనెలాఖరుకు 300 సేవలు**

ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు.

**త్వరలోనే టీటీడీ సేవలు..**

ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త కరెంటు కనెక్షన్ కావాలన్నా ఇప్పుడు వాట్సప్ ద్వారా అందుకోవచ్చన్నారు. 19 రెవెన్యూ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు.

**ఫోన్‌కే హాల్‌టికెట్స్..**

ప్రజలు తమ ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా దీని ద్వారా నమోదు చేయొచ్చన్నారు. 51 లక్షల లావాదేవీలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఇప్పటి వరకూ జరిగాయని.. విద్యాశాఖ నుంచి హాల్ టికెట్ల జారీ కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు.



పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లు నేరుగా వాళ్ల పోన్‌కే వచ్చేస్తున్నాయని.. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలు కూడా వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు.

**పూర్తి భద్రంగా డేటా..**

కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళు ‿ఠదన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుందన్నారు. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్సు ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉందన్నారు. సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలను ఏపీ ప్రారంభించగానే అటు మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టిందన్నారు. గ్రామవార్డు సచివాలయాలు తీసుకువచ్చాక గత ప్రభుత్వం మీసేవా కేంద్రాల నుంచి కొన్ని సేవలను తొలగించిందన్నారు. ఇప్పుడు వాట్సప్ గవర్నెన్సు వచ్చినంత మాత్రాన మీసేవా కేంద్రాల నుంచి సేవలను తొలగించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కావాలనుకుంటే వాట్సప్ గవర్నెన్సు ద్వారా లేదంటే మీసేవా ద్వారా ప్రభుత్వ సేవలు పొందొచ్చన్నారు.

**సీఎం లక్ష్యమిదే..**

క్యూఆర్ కోడ్ ద్వారా ఒక్కసారి ధృవీకరణ పత్రం జారీ అయితే అది శాశ్వతంగా ఇచ్చినట్టే అని వెల్లడించారు. ప్రతీ ఆరు నెలలకూ ఓ సారి ధృవీకరణ పత్రం పొందాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధాన్యం సేకరణను కూడా దీంతో అనుసంధానం చేయాలని నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వం అంటే కార్యాలయం కాదని.. అందించే సేవలు గుర్తుకు రావాలన్నారు. ఏది అమలు చేసినా ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి వాట్సప్ గవర్నెన్సు మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# వైసీపీకి రానున్నదంతా గడ్డుకాలమే

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి రానున్న కాలమంతా గడ్డుకాలమే. ఎందుకంటే ఇప్పటికే అనేక విషయాలపై విచారణ ప్రారంభించిన ప్రస్తుత ప్రభుత్వం అన్ని విభాగాల్లో జరిగిన అవినీతిపై లోతైన దర్యాప్తు చేయనుంది. అయితే ఆధారాలను స్పష్టంగా సేకరించిన తర్వాత మాత్రమే కేసులు నమోదు చేయనున్నారు. న్యాయస్థానాల్లో వీగిపోకుండా పకడ్బందీగా అగ్రనేతల మెడ చుట్టూ కేసుల ఉచ్చు బిగుసుకునే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వంలో అనుసరించిన లిక్కర్ అమ్మకాలపైనే ఈ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. లిక్కర్ స్కామ్ లో నిందితులను వరసగా అరెస్ట్ లు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే ఒక ప్రణాళిక ప్రకారం పోలీసు ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించనున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ అమ్మకాలను ప్రభుత్వమే జరిపింది. నాసిరకం మద్యాన్ని అధిక ధరకు విక్రయించడం, డిజిటల్ పేమెంట్స్ కు అంగీకరించకపోవడం వంటి అంశాలు ఈ విచారణలో కీలకంగా మారనున్నాయి. ప్రయివేటు సిబ్బందిని లిక్కర్ దుకాణాల్లో నియమించి జరిపిన అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం ఎటు వెళ్లిందన్న దానిపై ఇప్పటికే ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ప్రధానంగా ఇటీవల మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరును కూడా బయటపెట్టారు. ఆయనలే లిక్కర్ వ్యాపారంలో కీలకంగా వ్యవహరించారని సాయిరెడ్డి ఆరోపించారు. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారంటూ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఇప్పుడు ఈ ఫైలు వేగంగా ముందుకు కదులుతుంది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. అతనే ప్రధాన సూత్రధారి అంటూ సాయిరెడ్డి చేసిన కామెంట్స్ కోణంలో అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. తెర వెనక ఉండి ఆయనే అంతా నడిపించారని, లిక్కర్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎక్కడకు వెళ్లాయన్నది కసిరెడ్డిని విచారిస్తే ఖచ్చితంగా తెలుస్తుందని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో వైసీపీ అగ్రనేతల ప్రమేయం ఉండే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వ పెద్దలు కొంత ఆలస్యమయినా పకడ్బందీగా కేసును రూపొందించాలని ఆదేశాలు జరీ చేసినట్లు సమాచారం. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి విదేశాల్లోనూ లిక్కర్ షాపులను నడిపిన అనుభవం ఉందని తెలియడంతో ఆయన గత ప్రభుత్వంలో ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించారంటున్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు అత్యంత దగ్గరని, ఆప్తుడని కూడా గుర్తించారు. ఈ కోణంలోనే దర్యాప్తు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. కసిరెడ్డి రాజవేఖర్ రెడ్డి దొరికితే మొత్తం వ్యవహారం బయటకు వస్తుందని విచారణ చేస్తున్న అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి కోసం ఇప్పటికే వేట ప్రారంభమయిందని చెబుతున్నారు. ఆయన దొరికిన వెంటనే మద్యం కేసులో కీలక నేతలను కొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని కూడా అధికార వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. డిస్టలరీలు, మద్యం అమ్మకాలు, నాసిరకం మద్యం వంటి అంశాలపై ఇప్పటికే కొంత మేరకు ఆధారాలను సేకరించిన అధికారులు స్పష్టమైన సాక్షాధారాల కోసం ప్రయత్నిస్తున్నారు.

# అరకు కాఫీకి అందలం

-మొదటిపేజీ తరువాయి

అరకు కాఫీ అసెంబ్లీ సాక్షిగా మరో మారు వార్తల్లో నిలిచింది. గిరిజనులు సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేయడమే ఈ కాఫీకి ప్రత్యేక గుర్తింపు రావడానికి కారణం.

ప్రస్తుతం ప్రపంచ మార్కెట్‌లో సేంద్రీయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. దీంతో ఏజెన్సీలోని గిరిజనులకు చెందిన కాఫీ ఉత్పత్తికి దేశీయ, విదేశీ మార్కెట్‌లో ఆశించిన గిరాకీ ఏర్పడింది. దేశంలో కర్ణాటక రాష్ట్రం తరువాత స్థానం కాఫీ సాగులో ఆంధ్రప్రదేశ్‌దే కావడం విశేషం. అలాగే గిరిజన రైతులు రసాయన, ఆధునిక పద్ధతులకు దూరంగా వాటిని పండిస్తుండడంతో మార్కెట్‌లో మన్యం కాఫీ గింజలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. కాగా గతేడాది జూలైలో ఢిల్లీలో నిర్వహించిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ‘అరకు కాఫీ’ ప్రత్యేకతను ప్రత్యేకంగా ప్రస్తావించడంతో అప్పట్లో మరో మారు అరకు కాఫీ దేశ వ్యాప్తంగా చర్చకు వచ్చింది.

**1989 నుంచి మన్యంలో కాఫీ సాగు**

గిరిజనులు పోడు వ్యవసాయంపై ఆధారపడి అడవులను నాశనం చేయకుండా ఉండేందుకు గానూ 1989లో కాఫీ సాగును ప్రభుత్వం గిరిజనులకు పరిచయం చేసింది. దీంతో 1989 నుంచి 2002 వరకు కేవలం 32,072 ఎకరాల్లో మాత్రమే కాఫీ తోటలు అభివృద్ధి జరగ్గా, 2003 నుంచి 2008 వరకు 64,265 ఎకరాల్లో కాఫీ తోటలు వేశారు. ఆ తరువాత 2009లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా కాఫీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాయి. దీంతో 2009 నుంచి 2016 వరకు 61,684 ఎకరాల్లో, 2016 నుంచి 2024 వరకు 84 వేల ఎకరాల్లో కాఫీని అభివృద్ధి చేశారు. ఈ లెక్కన 1989 నుంచి 2024 వరకు ఏజెన్సీ వ్యాప్తంగా 2 లక్షల 42 వేల 21 ఎకరాల్లో కాఫీ తోటలున్నాయి. ఆయా తోటల ద్వారా 2 లక్షల 36 వేల 618 మంది గిరిజన కాఫీ రైతులు లబ్ధి పొందుతున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇవి కాకుండా గిరిజన రైతులు స్వయంగా తమ వారసత్వ భూముల్లో వేసుకున్న సుమారుగా 30 వేల ఎకరాలు కలిపి మొత్తం ఏజెన్సీ వ్యాప్తంగా ప్రస్తుతం 2 లక్షల 72 వేల ఎకరాల్లో కాఫీ తోటలున్నాయి. అయితే వాటిలో సుమారుగా లక్షా 52 వేల ఎకరాల్లో ఏడాదికి 71 వేల టన్నుల కాఫీ పండ్ల దిగుబడి వస్తుందని అంచనా. దీంతో సుమారుగా 14 వేల టన్నుల క్లీన్ కాఫీ గింజలు ఉత్పత్తి అవుతాయి. ఏడాదికి ఒక ఎకరం కాఫీ తోటతో సుమారుగా రూ.50 నుంచి రూ.60 వేల ఆదాయం సమకూరుతున్నది. దీంతో కాఫీ తోటల పెంపకంపై గిరిజన రైతులు ఆసక్తి చూపుతున్నారు. అలాగే సేంద్రీయ పద్ధతిలో కాఫీ ఉత్పత్తి జరగడంతో ఇక్కడ ఉత్పత్తి చేసే కాఫీ గింజలకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గిరాకీ ఉంది.

**కాఫీ తోటలకు ప్రాణం పోసిన చంద్రబాబునాయుడు**

2014లో సంభవించిన హుద్‌హుద్ తుఫాన్‌కు భారీ స్థాయిలో కాఫీ తోటలు ధ్వంసమయ్యాయి. దీంతో కాఫీ రైతులను ఆదుకునేందుకు 2015 నుంచి 2025 వరకు లక్ష ఎకరాల కాఫీ తోటల అభివృద్ధికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.526 కోట్లతో ఒక ప్రత్యేక ప్రాజెక్టును మంజూరు చేసింది. ఆ ప్రాజెక్టులో భాగంగా ప్రత్యేకంగా లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు అభివృద్ధి చేశారు. కాగా 2016లోనే చంద్రబాబునాయుడు మన్యం కాఫీని ‘అరకు కాఫీ’గా ప్రపంచానికి పరిచయం చేసి ప్రమోట్ చేశారు. ఇందులో భాగంగా అదే ఏడాది దేశ ప్రధాని మోదీతో పాటు అనేక మంది ప్రముఖులతో అరకు కాఫీని తాగించారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా అరకు కాఫీ మరింతగా ప్రాచుర్యం పొందింది.

**పార్లమెంట్‌లో కాఫీ స్టాల్ ఏర్పాటుకు చర్యలు**

అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్‌ను ఏర్పాటు చేయించిన సర్కారు పెద్దలు పార్లమెంట్‌లోనూ కాఫీ స్టాల్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. మంగళవారం అసెంబ్లీలో కాఫీ స్టాల్‌ను ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ జీసీసీ ఉత్పత్తులతో కూడిన గిఫ్ట్ ప్యాక్‌లను జ్ఞాపికగా అందించారు. తాను జీసీసీ చైర్మన్‌గా ఉన్న సమయంలో అరకు కాఫీ స్టాల్‌ను అసెంబ్లీ ఏర్పాటు చేయడం, పార్లమెంట్‌లో సైతం ఏర్పాటు చేసే అవకాశం దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, గిరిజన కాఫీని ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడుకు గిరిజనులుగా తామంతా రుణపడి ఉంటామని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ఈ సందర్భంగా ‘ఆంధ్రజ్యోతి’ ప్రతినిధికి తెలిపారు.

## అశోక్ లేల్యాండ్ బస్సులు ఇక ఏపీ నుంచే

-మొదటిపేజీ తరువాయి

మంత్రి లోకేశ్ బుధవారం సాయంత్రం 5 గంటలకు లాంఛనంగా ప్రారంభించనున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రూపుదిద్దుకున్న మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో అశోక్ లేల్యాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇందులో ఆ సంస్థ ఎలక్ట్రికల్ బస్ బాడీ బిల్టింగ్ ప్లాంట్ నెలకొల్పింది. దీనిని అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం చేసేలోపు అధికారంలోకి వైసీపీ వచ్చింది. అప్పటి నుంచి గత ప్రభుత్వం అశోక్ లేల్యాండ్‌కు తగిన సహకారం ఇవ్వలేదు. కొవిడ్ అనంతర పరిస్థితులు కూడా ప్లాంట్ కార్యకలాపాలకు ఆటంకంగా మారాయి. కూటమి ప్రభు త్వం వచ్చాక అశోక్ లేల్యాండ్ సంస్థ ప్లాంట్ ప్రారంభానికి చర్యలు చేపట్టింది. ఎలక్ట్రికల్ బస్సులే కాకుండా అన్ని రకాల బస్సులకు బాడీ బిల్డింగ్ చేసే దిశగా ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. అమరావతి రాజధాని ప్రాంత పరిధిలో ప్రారంభం కాబోతున్న మొట్టమొదటి ఆటోమొబైల్ ప్లాంటు ఇది.

మల్లవల్లి అశోక్ లేల్యాండ్‌లో ఫేజ్ -1లో 600 మందికి, ఫేజ్ -2 లో 1200 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 75 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్లాంటులో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో బస్సులకు బాడీ బిల్డింగ్ చేస్తారు. ఈ ప్లాంట్‌లో 7 మీటర్ల నుంచి 13.5 మీటర్ల వరకు బీఎస్- 6 మోడళ్ల బస్సులను ఉత్పత్తి చేస్తారు. ఈ ప్లాంటు ఫేజ్-1, 2లలో సంవత్సరానికి 2,400 బస్సుల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తుంది. అశోక్ లేల్యాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో 4వ స్థానంలోనూ, ట్రక్కుల ఉత్పత్తిలో 13వ స్థానంలోనూ ఉంది. ఇటీవల భారతదేశంలో 34వ ఉత్తమ బ్రాండ్‌గా ర్యాంక్‌ను పొందింది.

## ప్రాజెక్టులో తొలి ఏడాది యాక్షన్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

అలాగే ఈ సమావేశంలో నిధుల మంజూరు కోసం ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిర్దేశించిన నిబంధనల అమలుపై కూడా చర్చ జరిగింది.

రాజధాని అమరావతి నిర్మాణంలోనూ, ప్రొక్యూర్మెంట్, టెండరింగ్, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తున్నట్టు బ్యాంకుల సభ్యులకు సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు వివరించారు. అమరావతి నిర్మాణానికి భూమిలిచ్చిన రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక వ్యవస్థ రూపొందించినట్టు తెలిపారు. అమరావతి వాసులు అధికారులకు తమ సమస్యలు చెప్పుకునేందుకు, పరిష్కారం పొందేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కాగా, సీఆర్‌డీఏ అధికారుల ప్రజెంటేషన్ పట్ల ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## అమరావతికి ప్రధాని మోదీ

అమరావతి

అసెంబ్లీలోని ఛాంబర్‌లో మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళ వారం సమావేశమయ్యారు. రాజధాని పనుల పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోదీ ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు. అలాగే ప్రధాని అనుకూల సమయం, అందుబాటులో ఉన్న ముహూర్త సమయాలు తదితర అంశాలపై సీఎం సమావేశమయ్యారు. ప్రధాని కార్యక్రమం కోసం స్థలం ఎంపిక ఇతర అంశాలపైనా సీఎం చర్చిస్తున్నారు. నవనగరాల్లో ఇంకా పనులు ప్రారంభిం చాల్సినవి ఏంటి, వాటిల్లో ప్రధానితో ఏవి శంకుస్థాపన చేయించాలి అనే అంశాలపై సీఎం నివేదిక తయారు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. నేడు, రేపటి ఢిల్లీ పర్యటనలో మోదీని కలిసి రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని - చంద్రబాబు ఆహ్వానించనున్నారు. కాగా.. ఇప్పటికే రూ.22 కోట్లకు పైగా అమరావతిలో పనులు చేసేందుకు నిన్న (సోమవారం) కేబినెట్ కూడా ఆమోద ముద్ర వేసింది. అదే విధంగా ప్రధాని చేతుల మీదుగానే అమరావతి పనులు పున:ప్రారంభిస్తామని ఇప్పటికే ఓ కార్యక్రమంలో సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ముహూర్త సమయాన్ని సిద్ధం చేసుకుని ఢిల్లీ వెళ్లాలని సీఎం నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఏ సమయం బాగుంటుందనే దానిపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఢిల్లీ షెడ్యూల్ ఇదే...**

మరోవైపు ముఖ్యమంత్రి ఢిల్లీ షెడ్యూల్ కూడా ఖరారైంది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లనున్నారు సీఎం. ఈరోజు రాత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబంలో జరిగే వివాహ రిసెప్షన్‌కు హాజరవుతారు. రేపు (మార్చి 19) మధ్యాహ్నం గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌తో ముఖ్యమంత్రి సమావేశంకానున్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించనుంది. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఒప్పందాలు చేసుకోనున్నాయి. 19న సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి బయలుదేరి అమరావతికి తిరిగి వస్తారు. 20న అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబు పాల్గొంటారు. 20వ తేదీ రాత్రికి అమరావతి నుంచి తిరుమలకు వెళ్లనున్న సీఎం.. 21న తిరుమలలో కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం చేసుకుని అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు.

## నాతో మాట్లాడించింది ‘సాక్షి’ మీడియానే!

**గుంటూరు,**

“చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లపై నాతో మాట్లాడించింది సాక్షి మీడియా వాళ్లే. అందులో తన పాత్ర ఏమీ లేదు” అని సీఐడీ విచారణలో సినీ నటుడు పోసాని కృష్ణమురళి చెప్పినట్టు తెలిసింది. గత వైసీపీ హయాంలో హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబుపై పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ టీడీపీ కార్యకర్త బండారు వంశీకృష్ణ గత అక్టోబరు 9న సీఐడీ అదనపు డీజీకి ఫిర్యాదు చేశారు. దీంతో గుంటూరు సీఐడీ అధికారులు పోసానిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12న కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న పోసానిని సీఐడీ అధికారులు పీటీ వారెంట్‌పై గుంటూరు తీసుకువచ్చి కోర్టులో హాజరు పరచగా కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. కాగా, ఆ కేసులో మరిన్ని వివరాలు, ఆధారాలు రాబట్టాల్సి ఉందన్న సీఐడీ అధికారుల అభ్యర్థన మేరకు పోసానిని మంగళవారం ఒకరోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య కోర్టు కస్టడీకి అనుమతించింది. దీంతో మంగళవారం ఉదయం 10 గంటలకు సీఐడీ అధికారులు గుంటూరు జిల్లా జైలు నుంచి పోసానిని అదుపులోకి తీసుకున్నారు. తొలుత జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు చేయించాక సీఐడీ కార్యాలయానికి తరలించి డీఎస్పీ గోలి లక్ష్మయ్య ఆధ్వర్యంలో పోసానిని విచారించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు తిరిగి జిల్లా జైలుకు తరలించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు విచారణలో అధికారుల

**ప్రశ్నలు, పోసాని సమాధానాలు ఇవీ..**

సీఐడీ: హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు ఇతర నేతలపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీవద్ద ఉన్న ఆధారాలు ఏమిటి?

పోసాని: ఆరోజు నేను మాట్లాడిన అంశానికి సంబంధించి నాకేమీ తెలీదు. సాక్షి మీడియా వాళ్లే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వారిచ్చిన స్క్రిప్ట్‌నే చదివా. వారిచ్చిన ఫొటోలనే చూపించా.

సీఐడీ: మీకు ఫొటోలు, స్క్రిప్టు ఇచ్చిన సాక్షి మీడియా వాళ్లు ఎవరు?

పోసాని: వారెవరో తెలీదు. నాకు గుర్తులేదు. కానీ, వారు ఇచ్చిన స్క్రిప్టును నిర్ధారించుకోకుండానే మాట్లాడా. నేను ఎవరినీ తిట్టలేదు. అది మార్ఫింగ్ వీడియో.

సీఐడీ: గతంలో కూడా అనేకసార్లు మీరు ఇలానే మాట్లాడినట్లు వీడియోలు వచ్చాయి కదా?

పోసాని: నా కుటుంబం గురించి మాట్లాడడం వల్లే నేను కూడా ఆవేశంలో అలా మాట్లాడాల్సి వచ్చింది.

సీఐడీ: గత వైసీపీ ప్రభుత్వంలో లబ్ధి పొందడం వల్లే ఈ విధంగా ఆ పార్టీకి, ప్రభుత్వానికి అనుకూలంగా ప్రత్యర్థులపై అనుచిత వ్యాఖ్యలు చేశారా?

పోసాని: వైసీపీ ప్రభుత్వంలో నేనెలాంటి లబ్ధీ పొందలేదు. రెండేళ్ల కాల పరిమితి ఉన్న ఎఫ్‌డీసీ చైర్మన్ పదవిలో నేను 8 నెలలు మాత్రమే కొనసాగా. నెలకు రూ.మూడున్నర లక్షల జీతం వచ్చింది. అంతకుమించి నాకు ఎలాంటి లబ్ధీ జరగలేదు. వైసీపీ కోసం నేనే రూ.కోట్లు ఖర్చు చేశా.

# వాలంటరీ స్కీం ద్వారా విద్యుత్ వినియోగదారులకు 50% రాయితీ

## సోలార్ గ్రీన్ ఎనర్జీకి కేంద్రం ద్వారా సబ్సిడీ
## మీడియా సమావేశంలో ముత్తుకూరు సబ్ డివిజన్ విద్యుత్ సంస్థ ఏడి రాము వెల్లడి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 18



ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా వినియోగదారులు అదనంగా విద్యుత్ వినియోగం భారం పై వాలంటరీ స్కీం ద్వారా చెల్లించే డిపాజిట్లో 50% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. 2025 ఫిబ్రవరి 28 నాటికి ఉన్న విద్యుత్ సర్వీసుల వినియోగదారులకు మూడు మాసాల వ్యవధిలో డిపాజిట్ చెల్లింపులు ద్వారా 50% ఆదా పొందవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సోలార్ గ్రీన్ ఎనర్జీ పథకం కింద బ్యాంకు రుణాలతో 50 శాతం సబ్సిడీ ఉందన్నారుగృహ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఒక కిలోవాట్ విద్యుత్తుకు 30000 రెండు కిలో వాట్స్ కు 60000 ఇందులో 50% సబ్సిడీ పొందవచ్చున్నారుఎస్సీ ఎస్టీలకు పూర్తి రాయితీ సౌకర్యం కలదన్నారు. గ్రీన్ ఎనర్జీ ద్వారా విద్యుత్ ఆదాతో పాటు గణనీయంగా బిల్లును తగ్గి ఆయా సర్వీసుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తుకు వచ్చే సొమ్మును వారి వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు సమీప విద్యుత్ సబ్స్టేషన్ల మీసేవ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు ఈ విషయమై విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ స్టేషన్ ఏఈ బి సుకుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రత్మకం
## జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్

స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 18

దేశ చరిత్రలో తెలంగాణలో జరిపిన కుల గణన దేశానికి దిక్సూచి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, అన్నారు. మంగళవారం డోర్నకల్ పట్టణంలోని గాంధీ కూడలిలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు విద్యా,ఉద్యోగాలు,రాజకీయాల్లో 42 శాతం కల్పిస్తూ చట్టసభలో ఆమోదన జరపడం చరిత్రత్మక ఘట్టంగా అభివర్ణించారు. బీసీలకు మద్దతుగా కాంగ్రెస్ ఉందని చెప్పడానికి రిజర్వేషన్ల పెంపే నిదర్శమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అధ్యక్షులు సుమీర్ జైన్, పట్టణ ఉపాధ్యక్షులు హరికృష్ణ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోటిలింగం, నాయకులు శీలం శ్రీనివాస్, మాద శ్రీనివాస్,తాళ్ళూరి హనుమ, రెడ్డబోయిన శంకర్, అంబేద్కర్ సేవా సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు ఏపూరి రమణయ్య, డీటీపీ మహేష్,ఫరీద్, భాస్కర్, వేంకన్న, అంగోత్ వెంకన్న, ప్రవీణ్,నాని, తదితరులున్నారు.

# వైయస్సార్సీపి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం నాయకులకు అరుదైన గౌరవం.



ఏర్పేడు స్వర్ణసాగరం :-

శ్రీకాళహస్తి నియోజకవర్గం. బీసీ సెల్ అధ్యక్షులుగా ఎన్. శివయ్య ని, బూత్ కమిటీ వింగ్ అధ్యక్షులుగా జి. బత్తి శెట్టి ని,సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా టి. రామమూర్తి ని, గ్రీవెన్స్ సెల్ విభాగం అధ్యక్షులుగా ఎ. అయోధ్య ని,నియమించారు. శ్రీకాళహస్తి పార్టీ ఆఫీసు నందు పదవులు పొందిన వారిని మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దుస్సాల వుతో సన్మానించారు. పార్టీకి అండదండగ ఉంటామని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్,మాజీ మండలఇంచార్జ్ కిషోర్ రెడ్డి, కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాగార్జున రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ పార్టీ నాయకులు గంజి రవి యాదవ్,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి,శ్రీకాళహస్తినియోజకవర్గం మాజీబీసీ సెల్ జనరల్ సెక్రెటరీ. శ్రీమంతుల రామయ్య చారి,సోషల్ మీడియా కేశవులు రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# సమస్యల వలయంమల్లికార్జునపురం




## ప్రజా చైతన్య యాత్రలో స్థానికుల ఆవేదన

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 18

మండలం లోని మల్లికార్జునపురం గిరిజన కాలనీ లో ప్రజా చైతన్య యాత్ర 3 వ రోజు ఆ శాఖ కార్యదర్శి కాల్తీ రెడ్డి రవణమ్మ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర సాగింది.ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను సిపిఎం నేతలకు వివరించి పరిష్కార మార్గం సూచించాలని ఏ కరువు పెట్టారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పచ్చ మధు పాల్గొని మాట్లాడుతూ గిరిజనుల కు ఇచ్చిన 100 జగనన్న గృహాలు అసంపూర్తి నిర్మాణంతో నిరుపేదలు ఇళ్లలోకి చారలేని పరిస్థితి అని, నిరుపేద గిరిజనులకి ఉపయోగకరమైన గవర్నమెంట్ 4 పడకల హాస్పిటల్ నిర్మాణ దశలోనే ఆగిపోయిందని,రేషన్ కార్డులు లేవని అనేక సమస్యలను గిరిజనులు సిపిఎం పార్టీ నాయకులకు చెప్పి వాపోయారని వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వేగూరు వెంకయ్య బాట పెంచలయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడుగా అయ్యప్పన్



నాగలాపురం -స్వర్ణ సాగరం,మార్చి 18:

నాగలాపురం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తిరుపతి జిల్లా బిజెపి ప్రధాని కార్యదర్శి వరప్రసాద్, చిత్తూరు జిల్లా బిజెపి ఇంచార్జ్ రాటకొండ విశ్వనాథ్,నాగలాపురం మండల అధ్యక్షులు విజయన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎన్నికల్లో నిర్వహించగా నూతన బిజెపి మండల అధ్యక్షుడుగా ఎస్.అయ్యప్పన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎస్ అయ్యప్పన్ మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి సహకరించిన బూత్ స్థాయి అధ్యక్షులకు, శక్తి కేంద్రాల ప్రముఖులకు,సీనియర్ నేతలకు ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఎన్.సత్యనారాయణ రెడ్డి,రాజేంద్ర నాయుడు,మునస్వామి నాడార్,మణి నాయుడు,చొక్క లింగం ఆచారి శ్రీనివాసరావు,కమల్ రాజ్, చంద్రమోహన్,గుణశేఖర్,అబ్దుల్ రషీద్, బాబు రాయల్,మునీంద్ర గురుమూర్తి, ఆదర్శ నాగ శివ రెడ్డి,వేలాయుధం, వరదారెడ్డి,కాలిమత్తు,అజిత్ కుమార్, అమల,నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# ఎ.పి.ఎస్.ఇ.ఇ.యూనియన్ 327 సభ్యత్వం స్వీకరణ

నాగలాపురం -స్వర్ణ సాగరం,మార్చి 18:



పుత్తూరు డివిజన్ నాగలాపురం పట్టణంలోని ఉప విద్యుత్ శాఖ కార్యా లయం లో ఆవరణంలో డిస్కం సెక్రటరీ పి.షణ్ముగం ఆధ్వర్యంలో నాగలాపురం సెక్షన్ ఆరు మంది సిబ్బంది బాలాజి, ధరణి, జగన్నాధం, శరవణ, క్రాంతి జె.ఎల్. యమ్.గ్రేడ్–II,కాంచన అటెండర్ నూతన సభ్యత్వాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇ.ఆర్.ఓ.నాగలాపురం డివిజనల్ ప్రెసిడెంట్ యం.శేఖర్,డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.ఏలుమలై,డివిజనల్ ఫైనాన్స్ సెక్రెటరీ కె.రవిచంద్రన్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ యం.వేణు,రజని, శరన్,ఇతర డివిజనల్ నాయకులు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలన కొరకు నవోదయ 2.0 ప్రచార రథంతో అవగాహన కార్యక్రమం



జంగారెడ్డిగూడెం స్వర్ణ సాగరం

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఏలూరు మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా వార్ల ఆదేశాల మేరకు నాటు సారాయి నిర్మూలన కొరకు నవోదయం 2.0 లో భాగంగా జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో నాటు సారాయి ప్రభావిత గ్రామాలైన పంగిడిగూడెం, లక్కవరం దేవులపల్లి, మరియు పుట్లగట్ల గూడెం గ్రామాల లోని సర్పంచ్, విఆర్ఓ , విఆర్ఏ లతో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు నాటు సారాయి సేవించడం వలన కలిగే అనర్థాలను వివరించినామని మరియు నవోదయం 2.0 ప్రచార రథంతో అవగాహన కల్పిస్తున్నామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ కే శ్రీను బాబు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# సంపద తయారీ కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చి18.

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెత్తతో సంపద తయారీ కేంద్రాలను అందరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని డి ఎల్ పి ఓ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన పాల్యాయిపాడు గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నివాసాల నుండి వెలువడే చెత్తాచెదారాలను నిర్లక్ష్యంగా వీధుల్లో పడవేయకుండా గ్రామాల్లో ఉన్న గ్రీన్ అంబాసిడర్లకు తడి పొడి చెత్తను వేరువేరు డబ్బాల్లో వేసి అందించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి గ్రీన్ అంబాసిడర్స్ కి ఇవ్వాలని, ఐవిఆర్ ఎస్ కాల్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, గ్రీన్ అంబాసిడర్ లో పాల్గొన్నారు.

# కనిగిరిలో బాలికపై ఉపాధ్యాయుడి వేధింపులు

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 18



కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడి ఉదంతం మంగళవారం వెలుగు చూపింది.పాఠశాలలోని రంగారెడ్డి అనే ఉపాధ్యాయుడు పలువురు బాలికలను లైంగికంగా వేధింపులు గురి చేస్తున్నాడని ఆరోపణపై కనిగిరి పోలీసులు అతనిని అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు.ఈ కీచక ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు.

# ఆర్థిక అక్షరాస్యత ద్వారాసైబర్ నేరాలకు అడ్డుకట్ట

## అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో బ్యాంక్ మేనేజర్ సంజీవ్

అనంతసాగరం స్వర్ణసాగరం మార్చి 18




ఆర్థిక అక్షరాస్యత ద్వారా సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ సంజీవ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బి అగ్రహారం లో మంగళవారంరిజర్వ్ బ్యాంక్ ఆదేశాలతో అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖాతాదారుల అవగాహన సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్థిక అవగాహన లోపంతో సైబర్ నేరాల ద్వారా డిపాజిటర్లు నష్టపోతున్నారని తెలిపారు ఇందుకోసం బ్యాంకు కార్యాకలాపాలపై అమలవుతున్న సేవింగ్స్ ఖాతాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.పీఎం ఎస్బివై, పీఎం జె జె బివై,పీఎం ఏపీ వై సుకన్య యోజన పథకాలను కూలంకషంగా వివరించారు. నామినేషన్ ప్రాధాన్యతను గురించి విపులీకరించారు. బ్యాంకుల వివరాల బుక్లెట్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో హెచ్ ఓ రాజశేఖర్ స్థానిక సర్పంచి లక్ష్మీదేవి వి హెచ్ ఎ రమ్య బిఓడి అంకిరెడ్డి సుబ్బారావు రిటైర్డ్ మేనేజర్ సూర్య ప్రకాష్ డి సుబ్బారావు సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు ఏసుబాబు పద్మావతి ఖాతాదారులు పాల్గొన్నారు

# మాల రక్త బంధువుల్లారా తరలిరండి

## కోట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

కోట స్వర్ణసాగరం మార్చి 18



సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ క్రీమిలేయర్ తీర్పు ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 23వ తేదీ ఆదివారం తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ ప్రాంగణంలో జరిగే హలో మాల చలో తిరుపతి కార్యక్రమానికి వేలాదిమంది మాలలు తరలివచ్చి కార్యక్రమంను జయప్రదం చేయాలని కోట మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కోటలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మీజూరు మాధవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తిరుపతి జిల్లా మాల గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేటిక్ చైర్మన్ వెంట్రపాటి శ్రీనివాసరావు, మాల జేఏసీ చైర్మన్ తాళ్లపాక రాము, జేఏసీ సెక్రెటరీ ఎస్.జయచంద్ర,జేఏసీ మెంబర్,సి.బాలకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 90 లక్షల మంది మాలలను అనేక కుట్రలతో తగ్గించే పరిస్థితి రాష్ట్రంలో ఉందని,మాలలు ప్రమాదంలో ఉన్నారన్నారు. మాలలను చైతన్యం చేసి జరుగుతున్న కుట్ర పై బోధించి, సమీకరించి, పోరాడవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.మార్చి 23వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతిలో నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగే హలో మాలా చలో తిరుపతి కార్యక్రమానికి కోట పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా మాలలు తరలివచ్చి మాలల సత్తా చూపాల్సిన సమయం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి లీగల్ అడ్వైజర్ దాసరి అశోక్ కాంబ్లే, ప్రధాన కార్యదర్శి పాల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు మాదురు శ్రీనివాసులు, మీడియా ఆర్గనైజర్ సెక్రెటరీ పనాబాక హేమంత్ (గని),ట్రెజరర్ పిండి కేశవులు,సంయుక్త కార్యదర్శి కుదురు కోటేశ్వరరావు,రాజముని భూపతి సాయి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు 200 యూనిట్లు,మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ విధానంపై హర్షం.

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మార్చి 18



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగాఉన్న చేనేతలకు,మరమగ్గాలకు ప్రభుత్వ నిర్ణయం హర్షదాయకం అని జాతీయ దేవాంగ చేనేత నాయకుడు గుత్తి త్యాగరాజు అన్నారు.ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వినర్ గా ప్రత్యేక భాద్యతలు నిర్వహిస్తున్న గుత్తి త్యాగరాజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,చేనేత జవుళీ శాఖ మంత్రి సవిత కు,మెయిల్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర మంత్రి మండలికి,ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధికి విధ్యుత్ విదానం ఒక నిదర్శనం అన్నారు.చేనేత సమాజానికి ఇచ్చిన హామీలను నెరవేర్చుతుంది అన్న నమ్మకం రుజువయిందని గుత్తి త్యాగరాజు పేర్కొన్నారు.

# వేసవిలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా తీసుకోవాలి.



డాక్టర్ ప్రవీణ్ కుమార్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 18

వేసవి నేపథ్యంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల ప్రతీఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు బయట ఎక్కువగా తిరిగే ప్రయత్నం చేయరాదని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు.మంగళవారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని దేవాంగ నగర్ నందుగల ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సమగ్ర శిక్ష,బంగారు బాల్యం కమిటి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉదయం పదకొండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సూర్యకిరణాలు నిటారుగా భూమిపై పడతాయని ఆ సమయంలో ఎక్కువగా బయట తిరిగితే అతి నీల లోహిత కిరణాలు నేరుగా చర్మంపై పడి చర్మం దెబ్బతీస్తాయని అలాగే అంతర్గతంగా కూడా ఈ కిరణాల ప్రభావం ఉంటుందని తెలిపారు.ఉష్ణతాపం ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోందని వేసవిలో పిల్లలు ఎండదెబ్బ, నీరసం, జబ్బుల బారిన పడకుండా ఉండాలంటే, తగినంత నీరు తాగడం, మధ్యాహ్న వేళ బయటికి వెళ్ల డం తగ్గించడం, తేలికైన ఆహారం తీసుకోవడం, సూర్యరశ్మి నుంచి రక్షణ కల్పించడం వం టి జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు దీవెన, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, షహనాజ్, బంగారు బా ల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గం సంబరాలు



కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 18

మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పాటై నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కమిషనర్ డానియల్ జోసఫ్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేణులంతా సమైక్యంగా పనిచేసి మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని,చరిత్రలో ఏ నాయకుడికి రానంత ప్రజాధరణం జగన్ కు వచ్చిందని ఆయన అన్నాడు. ఇలాంటి పాలన మరల రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డేనియల్ జోసఫ్ పాలకవర్గం మున్సిపల్ కౌన్సిల్ సిబ్బంది మున్సిపాలిటీ కార్యాలయంలోని అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మార్పు మొదలైంది....అధికార టిడిపిని వీడి వైఎస్ఆర్సిపిలో చేరిక

ఏర్పేడు స్వర్ణ సాగరం :-



శ్రీకాళహస్తి నియోజకవర్గం,ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ యూత్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి మరియు సర స్వతి కండ్రిగ గ్రామానికి చెందిన తెలు గుదేశం యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు వినోద్ రెడ్డి, ఢిల్లీ బాబు, దినేష్ ,ఉపేంద్ర కుమార్, కుబేరుడు, వెంకటేష్, ప్రశాంత్,భాస్కర్ తదితరులకు కండువా కప్పి పార్టీలోకి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,ఏర్పేడు ఇంచర్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి,మండల ప్రెసిడెంట్ కునాటి రమణయ్య యాదవ్,బత్తి శెట్టి, శివయ్య, రామ్మూర్తి, అయోధ్య, కేశవ, రాజశేఖర్, రామాచారి, రవి యాదవ్, గాలి రవి, చల్లా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన నేషనల్ డిఫెన్స్ కళాశాల అధికారుల బృందం





- పారిశ్రామిక ప్రగతి, క్రమశిక్షణ పట్ల ప్రశంస

శ్రీసిటీ,స్వర్ణ సాగరం మార్చి 18, 2025:

భారతదేశ పారిశ్రామిక వృద్ధి, మౌళిక సదుపాయాలు, ఆర్థికాభివృద్ధిపై అధ్యయనంలో భాగంగా న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ (NDC) కు చెందిన 17 మంది సభ్యుల ప్రతినిధి బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించి ంది. మేజర్ జనరల్ సి.పి.సంగ్రా, AVSM YSM (రిటైర్డ్) నేతృత్వంలో భారత సాయుధ దళాల ఉన్నతాధికారులు, విదేశీ ప్రతినిధులతో సహా విచ్చేసిన బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ఏకీకృత వ్యాపారానుకూల వాతావరణం, ప్రపంచ పెట్టుబడులకు అనువైన గమ్యస్థానం, భారతదేశ తయారీ మరియు లాజిస్టిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో భాగస్వామ్యం గురించి ఆయన వారికి వివరించారు. పారిశ్రామిక కేంద్రం ప్రత్యేకతలను వివరిస్తూ, ఇక్కడి ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక వసతులు, నైపుణ్యాభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు శ్రీసిటీని స్థిరమైన వృద్ధి, సామాజిక ఆర్థిక పురోగతికి ఒక నమూనాగా మార్చిందని పేర్కొన్నారు. శ్రీసిటీ వ్యూహాత్మక ప్రదేశం యొక్క ప్రాముఖ్యత, మేక్ ఇన్ ఇండియా చొరవకు మద్దతిస్తూ దేశ తయారీరంగ బలోపేతంలో శ్రీసిటీ పాత్రను ఆయన హైలైట్ చేశారు. విస్తృతమైన ఉపాధి అవకాశాల కల్పన, మహిళా సాధికారతకు తోడ్పాటు, వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ద్వారా ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా పరిగణించబడే ఈ ప్రాంతంలో శ్రీసిటీ ఎలాంటి మార్పులు తెచ్చాయో వివరించారు.శ్రీసిటీ పారిశ్రామిక విధానం, సులభతరం వ్యాపారం, లాజిస్టిక్స్ సామర్థ్యం, సామాజిక వసతులు, భద్రత తదితర అంశాలపై ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. శ్రీసిటీ ప్రణాళికాబద్ధ అభివృద్ధి నమూనాను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. భారత అంతరిక్ష పరిశోధన, డిఫెన్స్ రంగాలతో సహా పలు జాతీయ ప్రాజెక్టులకు సహకారం అందించడంలో శ్రీసిటీ పరిశ్రమల కీలక పాత్రను అభినందించారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలతో పాటు కోల్గేట్, పెప్సీ పరిశ్రమలను వారు సందర్శించారు.వికసిత్ భారత్ లక్ష్యంగా శ్రీసిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్లాగిస్తూ, ఇక్కడ క్రమశిక్షణ అద్భుతమంటూ టీమ్ లీడర్ ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ పర్యటన కోఆర్డినేటర్‌లుగా ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ (APHRDI) డైరెక్టర్ జి.శ్రీనివాసులు, కొంతమంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# అటవీ పోడు భూములకు హక్కు పట్టాలివ్వాలి.

## అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి..

## సిపిఎం ఆధ్వర్యంలో రెండో రోజు కొనసాగిన ప్రజా చైతన్య యాత్ర...

పోలవరం/బుట్టాయగూడెం, మార్చి18,( స్వర్ణ సాగరం )

జాతీయ అటవీ హక్కు గుర్తింపు చట్టం 2006ను పటిష్టంగా అమలు చేయాలని సిపిఎం బుట్టాయగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో రెండో రోజు మంగళవారం మండలం లోని పులిరాముడుగూడెం, కోటరామచంద్రపురం,ఆచ్యయ్యపాలెం,నూతి రామన్నపాలెం, మంగయ్యపాలెం, నిమ్మలగూడెం పంచాయతీలు రామన్నగూడెం పునరావాస కాలనీలలో ప్రజా చైతన్య యాత్ర కొనసాగింది.ఈ యాత్రలను ఉద్దేశించి యాత్ర బృందం నాయకులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ తాతముత్తాతల కాలం నుంచి అడవినే నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తూ జీవనం కోనసాగిస్తున్న ఆదివాసీ గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని విమర్శలు చేశారు.పోడు సాగుదార్లు వ్యక్తి గత క్లయిమ్ చేసినా ఫారెస్ట్,రెవిన్యూ అధికారులు సర్వేల పేరుతో జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు.రాష్ట్ర అటవీ శాఖా మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నింట్లో భాగస్వామ్యం అయ్యి తన శాఖా పనులు చేయడం లేదని విమర్శలు చేశారు. పోడు భూములు సాగు చేస్తున్న వారికి ఆదివాసీ దినోత్సవసందర్భంగా హక్కు పట్టాలు ఇచ్చేవారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి అంటూనే హక్కు పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. తక్షణమే పోడు భూములకు పట్టాల కోసం క్లయిమ్ చేసిన వారందరికీ జాతీయ అటవీ హక్కు గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైన్లు పూర్తిగా లేవన్నారు.77ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా సరైన రోడ్లు, డ్రైన్లు లేని గ్రామాలు ఉన్నాయని




అన్నారు.అన్నిగ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.మండలం లోని కామయ్యకుంట, రెడ్డి కోపల్లి, గోగుమిల్లి ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. రోడ్లు లేవని సాకుతో బస్సు సర్వీస్ ను నిలిపిన ప్రభుత్వం,ఆర్ టి సి అధికారులు బస్సు సర్వీస్ ను పునః రుద్ధరణ చేపట్టాలని అన్నారు. స్థానిక సమస్యలు పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలనీ అన్నారు. ఈ యాత్రలో సిపిఎం నాయకులు పోలోజు నాగేశ్వరావు, చుంద్రు బుల్లెమ్మ, కె భీమరాజు, ఎస్ సాయి కృష్ణ, శివ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

# మానసిక విద్యార్థిని విద్యార్థులతో మదర్ సేవాసమితి





కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 18

కనిగిరి మున్సిపాలిటీలోని ఎస్. కే .ఆర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏ.ఎం.సి.రవి (జి. రవీంద్ర నాయక్ ) ఆర్థిక సహాయంతోభోజన వసతి కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హాజరై మాట్లాడుతూ మదర్ సేవా సమితి సభ్యులైన రవి సతీమణి అరుణ వర్ధంతి సందర్భంగా మానసిక దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు భోజన వసతి కల్పించడం వారితో కలిసి సేవా సమితి సభ్యులు సమయాన్ని కేటాయించి విద్యార్థుల యొక్క సంతోషాన్ని పెంపొందించి నందుకు చాలా ఆనందంగా ఉందని సేవా సమితి సభ్యులు భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు ఈ ఆశ్రమ పాఠశాలలో జరిపి విద్యార్థిని విద్యార్థులకు మనోధీరాన్ని పెంపొందించాలని సేవాసమితి సభ్యులకు కోరినారు.సదరు కార్యక్రమ నిర్వహణకు ఆర్థిక సహాయం అందించినటువంటి (ఏ.ఎం.సీ .రవి) జి .రవీంద్ర నాయక్ కి మరియు సేవా సమితి సభ్యులకు ఆశ్రమ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియపరిచినారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది షేక్.సుమైర్ మదర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ .ఎన్ .రసూల్, పసుపులేటి అరుణోధర్, %శీఇటశీతీస% ప్రిన్సిపాల్ రమేష్, ఆర్. ఎం.పీ .డాక్టర్లు పచ్చవ వెంకట చంద్రశేఖర్, డి .చెంచులు ఆర్యవైశ్య నాయకులు వాగిచెర్లవెంకటేశ్వర్లు ఎల్.ఐ.సి నారాయణ, మాజీ ఏ.ఎం.సీ డైరెక్టర్ బొట్టు శీనుషేక్ హజరత్ అలీ,ఫిరోజ్ ఖాన్ షేక్ జిలాని మరియు రవీంద్ర నాయక్ కుటుంబ సభ్యులు స్నేహితులు ఆశ్రమ పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కనిగిరి ఎస్సీ హాస్టల్ ను మూసివేయొద్దు.




## దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ &ప్రజా సంఘాల నాయకులు.

## 46 సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులకు వసతి కల్పించిన హాస్టల్ తరలింపు బాధాకరం.

## హాస్టల్లో ఇక్కడే కొనసాగించాలని దళిత, ప్రజాసంఘాలు డిమాండ్.

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 18

కనిగిరి లో ఉన్న ఎస్సీ హాస్టల్ ప్రభుత్వం తరలించాలని చూస్తే సహించేదే లేదని దళిత, ప్రజా సంఘాల నాయకులు, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు.మంగళవారం కనిగిరి లోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆర్ ఐ కి ఎస్సీ హాస్టల్లో కనిగిరిలో ఉంచాలని అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 46 సంవత్సరాలుగా ఎస్సీ హాస్టల్ కనిగిరిలో ఉందని గతంలో రెండు హాస్టల్లో ఎస్సీల కొరకు ఉండేవని వాటిలో ఒకదానిని కంచర్ల వారి పల్లకి గతంలోనే తరలించడం జరిగిందని నేడు ఈ హాస్టల్లో కూడా మూసివేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు.కనుక కనిగిరి ఆర్డిఓ కేంద్రం కనుక ఇక్కడ ఎస్సీల కొరకు ఒక్క హాస్టల్ కూడా లేకపోతే ఎస్సీ విద్యార్థులు ఎక్కడ చదువుకోవాలని అన్నారు. కనుక ఎస్సీ హాస్టలను ఇక్కడే ఉంచాలని ఎక్కడికి తరలించవద్దని మూసి వేయవద్దని ఆయన కోరారు సరైన వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతూ ఉన్నారని అన్నారు 20 లక్షలతో మరమ్మత్తులు కూడా చేస్తూ హాస్టల్ను తరలించడం ఏమిటని అన్నారు ప్రభుత్వం జోక్యం చేసుకొని హాస్టల్ని ఇక్కడే ఉంచే విధంగా చూడాలని కోరారు, ఎస్సీలు కనిగిరి నియోజకవర్గంలో 60 వేల మంది ప్రజలు ఉన్నారని నియోజకవర్గ స్థాయిలో కనిగిరిలో ఎస్సీ హాస్టల్ లేకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు ఏ ఎస్ డబ్ల్యూ ని ఫోన్ సంప్రదించగా మీరు డిడిని కలవాలని తెలిపారు ఆనంద నిలయం ఉంది కదా అనే ప్రశ్నించారు.ఆనంద నిలయంలో సీట్లు సంఖ్య ఎస్సీలకు ఎన్ని ఉంటాయని ప్రశ్నించగా ఏదైనా సరే మీరు డిడి తో మాట్లాడండి ఫోన్ పెట్టేశారు కనుక హాస్టల్ ఎక్కడ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య, సర్పంచ్ దమ్ము వెంకటయ్య,కటికల ఆగస్టీన్, బాలబాదుర్ల, సుధాకర్, సింహాద్రి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమం వారి విలువ కోసమే తపించే వ్యక్తి నారా రామమూర్తి నాయుడు





## మాజీ ఎంపీటీసీ నాగేశ్వర చౌదరి ఆధ్వర్యంలో 250 మందికి అన్నదానం

కాణిపాకం, మార్చ్ 18 స్వర్ణ సాగరం

కార్యకర్తల కోసం నిరంతరం తపించే మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు జన్మదిన వేడుకలు. ఐరాల మండలం మద్దిపట్లపల్లి మాజీ ఎంపిటిసి నాగేశ్వర చౌదరి ఆధ్వర్యంలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు 73వ జయంతి నీ కానిపాకం అగరంపల్లి వద్ద నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి గజమాలవేసి నివాళులర్పించారు, అప్పట్లో ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు చేసిన సహాయం గుర్తు చేసుకున్నారు,భారీ కేక్ కటింగ్ చేసి అభిమానులకు పంచిపెట్టారు, అనంతరం 250 మందికి పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, ఇప్పటిలా సెల్ ఫోన్లు ఉండేవి కావు అప్పుడుల్యాండ్ ఫోన్ లో సమస్య చెప్పిన దాని పరిష్కారం అయ్యేంతవరకు ఊరుకునే వారు కాదు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీపాద గ్రూప్స్ చైర్మన్ రాళ్లపల్లి చిట్టిబాబు నాయుడు , కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ ఐరాల మాజీ వైస్ ఎంపిపీ ధనుంజయ నాయుడు, చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నరసింహనాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు నటరాజ, బాల, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు, సుధీర్, మధు, రాష్ట్ర తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ శరవణ కుమార్ , బెస్తపల్లి సుబ్బయ్య,పెద్ద ఎత్తున పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంగవరంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘన విజయం.

కోవూరు, స్వర్ణ సాగరం, మార్చి 20:

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం గంగవరం గ్రామంలో "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, గంగవరం సర్పంచ్ యేడెం లక్ష్మీకుమారి, ఎంపీటీసీ శింగారెడ్డి సుమిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శి నాయబ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మాట్లాడుతూ, "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" కోసం చేస్తున్న కృషిని కొనియాడారు.గ్రామ సర్పంచ్ యేడెం లక్ష్మీకుమారి మాట్లాడుతూ, గ్రామస్తులు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సహకరించాలని కోరారు. ఎంపీటీసీ శింగారెడ్డి సుమిత్రమ్మ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గంగవరం గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి దోహదపడింది. గ్రామస్తులు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.





ఈ కార్యక్రమం గురించి మరికొన్ని వివరాలు:

గ్రామస్తులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.

చెత్తను ఎలా నిర్వహించాలి, పారిశుధ్యం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.

గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

గ్రామస్తులు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఎస్సీ వర్గంలోని అన్ని కులాలకు న్యాయం చేసేలా క్యాబినెట్ నిర్ణయం స్వాగతనీయం..



## రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రిపోర్టుకు క్యాబినెట్ ఆమోదం ఆనందదాయకం

## ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు

## సి మంజునాథ్ టీడీపీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు

గుడిబండ స్వర్ణ సాగరం మార్చి 18

దళితుల్లో సామాజికన్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడిన పార్టీ టీడీపీ. ఎస్సీలకు అన్ని విధాలా న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన చంద్రబాబు దానికి కట్టుబడి ఉన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ రిజర్వేషన్ అమలు కోసం రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ వేసి, అన్ని కులాలు, ఉపకులాల సంఘాలతో మీటింగులు నిర్వహించి అనేక ఆలోచనలను సమీకరించి కమిషన్ రిపోర్టును ప్రభుత్వానికి ఇచ్చారు. దీనికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దళితులకు రాజ్యాధికారం, గౌరవం కల్పించడంలో చంద్రబాబు గతంలో తన చిత్తశుద్ధిని మరోసారి నిరూపించారు. బాలయోగికి లోక్ సభ స్పీకర్, ప్రతిభాభారతికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ పదవులు ఇచ్చిన ఘనత చంద్రబాబుది. జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాల్లో అవకాశాలు దక్కని వారికి ప్రాధాన్యతనిచ్చేందుకు చంద్రబాబు సంకల్పించారు. రామచంద్రరాజు కమిషన్ వేసి, రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత చంద్రబాబుది. దీనివల్ల 25వేల ఉద్యోగాలు మాల, మాదిగలకు దక్కాయి. 2024 ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఎస్సీ వర్గీకరణకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. గతంలో ఉషామెహర కమిషన్ ఏపీలో పర్యటించి కులాల మధ్య అసమానతలు, విద్య, ఉద్యోగాల్లో అసమానతలు ఉన్నాయని ప్రభుత్వానికి తెలిపింది. అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో దళిత కులాలు, ఉపకులాలకు న్యాయం చేయాలనే చంద్రబాబు నిర్ణయాన్ని దళిత లందరం స్వాగతిస్తున్నాం. అన్ని కులాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని చంద్రబాబు తీసుకున్నారు. 30ఏళ్ల దళితుల పోరాటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సముచిత గౌరవాన్ని ఇస్తూ మంచి నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చినప్పుడు ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన ప్రకటన చేశారు. ఎన్డీయే భాగస్వామ్యంలో ఎస్సీ వర్గీకరణ జరగడం చాలా ఆనందంగా ఉందని మంజునాథ్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఓటర్ల సంఖ్య 1200 దాటితే బైఫర్ కేషన్ చేస్తాం



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారి,భూసంరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రోస్ మాండ్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓటర్ల సంఖ్య 1200 దాటితే బైఫర్ కేషన్ చేసుకోవడానికి అవకాశం ఉన్నట్టు చెప్పారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు,తొలగింపు,పోలింగ్ కేంద్రాలు తదితరాంశాలపై వివిధ రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఆర్వో రోస్ మాండ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం రెండు లక్షల 14 వేల 992 ఓటర్లు ఉన్నట్టు పేర్కొన్నారు. ఇందులో పురుషులు ఒక లక్ష 4 వేల 146 కాగా,మహిళలు ఒక లక్ష పదివేల 835 మంది ఉన్నారన్నారు.ఈ నేపథ్యంలో 76,418 కుటుంబాలు నియోజకవర్గ స్థాయిలో ఉన్నట్టు ఆమె చెప్పారు.ప్రస్తుతానికి ఓటర్ల సంఖ్య 1200 దాటినవి బుచ్చినాయుడు కండ్రిక మండలం వెస్ట్ వరవత్తూరు, వరదయ్యపాలెం మండలం చీలంపల్లి గ్రామాలు ఉన్నట్టు వివరించారు. తదనంతరం అఖిలపక్షం నేతలు కొన్ని సమస్యలను ఈఆర్వో దృష్టికి తీసుకొచ్చారు.సత్యవేడు మండలం రామచంద్రాపురం ఓటర్లు దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెంగంభాకం గ్రామానికి వెళ్లి ఓటు వేసే పరిస్థితి ఉన్నట్టు వైఎస్ఆర్సిపి నాయకుడు శ్రీధర్ రెడ్డి విన్నవించారు.అలాగే కేవిబి పురం మండలం కొండల్లో ఆధవరం ఓటర్లు పేరందేశంకు వెళ్లి ఓటు వేస్తున్నట్టు సిపిఎం మండల నాయకుడు రమేష్ ఈఆర్ఓ దృష్టికి తెచ్చారు. సత్యవేడు ప్రాంతం తమిళనాడుకు సరిహద్దును ఉండటం వల్ల అధికంగా బోగస్ ఓటర్లు నమోదు అయినట్టు బిజెపి నాయకుడు బండారు మోహన్ బాబు విన్నవించారు.సమస్యలపై ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారి రోస్ మాండ్ స్పందిస్తూ పోలింగ్ కేంద్రాల బైపర్ కేషన్కు సంబంధించి సమగ్ర నివేదికను పంపాలని ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్ను ఆదేశించారు. ఈ సమావేశంలో పిచ్చాటూరు తహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం,స్థానిక రెవెన్యూ డిటి త్యాగరాజ్,డేటాఎంట్రీ ఆపరేటర్ మాధురి,టిడిపి నాయకుడు దిలీప్,వైఎస్ఆర్సిపి నాయకుడు శ్యాం ప్రసాద్ రెడ్డి,బిజెపి నాయకుడు మునికృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 18

బంగారుపాళ్యం మండల పరిధిలోని పాలేరు పంచాయతీ నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం బంగారుపాళ్యం మండల వ్యవసాయ అధికారి చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిత్తూరు రైతు వనరుల కేంద్రం నుంచి ఏడిఏ విజయశంకర్ రెడ్డి పాల్గొని వ్యవసాయంలోని మెలకువలు గురించి తెలియజేశారు మరియు వరిలో కాండం తొలిచూ పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు రైతులందరూ తప్పకుండా పీఎం కిసాన్ నందు ఈ కే వైసీ చేసుకోవాలని భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు సేవ కేంద్రం నందు వారి వివరములను తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు ప్రకృతి వ్యవసాయం గురించి అంబికా గాంధీ వివరించారు అన్ని రకాల కషాయాలు వాటిని ఉపయోగించే విధానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిట్టిబాబు. విస్తరణాధికారులు సాదరయ్య,చంద్రిక గ్రామ రైతులు పాల్గొన్నారు

# తెలుగు సంవత్సరాది సందర్భంగా పేదలకు వస్త్రాల పంపిణీ.....



నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 18

తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్క్ లో మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు తెలుగు సంవత్సరాదికి ప్రత్యేక చరిత్ర ఉందని మానవ జీవితం వలనే పండగ రోజున తీపి, చేదు, వగరు, పులుపు రుచులతో ఉగాది పచ్చడి చేయడం విశేషం అన్నారు. రైతులు, ప్రజలు ఎంతో ఆనందంగా చేసుకుంటున్న ఉగాదికి అందరూ సుఖశాంతులతో ఉండాలని వారు కోరారు. పండుగ రోజున పేదలందరూ కూడా సంతోషంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కేత సుబ్బారావు, కాంగ్రెస్ నాయకుడు ఆరవ రామ్మోహన్రావు, బెడదవోలు రఘురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీల ప్రతిభను వెలికితీసేందుకే యువ ఉత్సవ్



## జిల్లాక్రీడల అధికారి రాంచందర్ నాయక్

సూర్యాపేట,స్వర్ణసాగరం మార్చి18:

ప్రభుత్వ హాస్టళ్ళలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలోయువ ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి రాంచందర్ నాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల డి కళాశాలలో ఏర్పాటు చేసిన యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ హాస్టళ్ళలో చదువుకున్న విద్యార్థులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.కళాశాల విద్యార్థినీలు సైన్స్ ఎగ్జిబిషన్లో భాగంగా వివిధ రకాల ప్రదర్శనల్లో తమ ప్రతిభకు పదును పెట్టారన్నారు. నూతన ప్రయోగాలతో విద్యార్థినీల విజ్ఞానం పెంపొందడంతో పాటు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యువ ఉత్సవ్లో భాగంగా కల్చరల్, మొబైల్ ఫోటో గ్యాలరీ, డ్రాయింగ్, పోయట్రి, స్పీచ్, సైన్స్ ఎగ్జిబిషన్(గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్(ఇండిజ్యూవల్) వంటి 7రకాల పోటీల్లో విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభను కనభర్చినట్లు తెలిపారు. ప్రతిభ కనభర్చిన విద్యార్థినీలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుక్క సుమీల, నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి ప్రదీప్ సింగ్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డిని కలిసిన దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి స్వర్ణసాగరం మార్చి 18

రాజ్యసభ సభ్యులు టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి మాతృమూర్తి ఎర్రం పిచ్చమ్మ అంత్యక్రియలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం బాపట్ల జిల్లా మేదరమెట్ల కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ హెలిపాడ్ వద్ద వైఎస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# కనిగిరిలో ప్రత్యేక నిఘా



కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 18

ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో ఆమోదం ప్రకటించగా కనిగిరిలో ఎటువంటి అవాంఛనీయ ఘటన చోటు చేసుకోకుండా ముందస్తుగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కనిగిరి ఎస్సై తుళ్లూరు శ్రీరామ్ తెలిపారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘ పెట్టినట్లు ఆయన తెలిపారు. కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ పామూరు బస్టాండ్ వంటి సెంటర్లలో ప్రత్యేక పోలీస్ బంధువస్తు పర్యవేక్షించారు.

# వేరుశనగ పంట పై శిక్షణ కార్యక్రమం...



తవణంపల్లె స్వర్ణసాగరం మార్చ్-18

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ మరియు ఆయిల్ సీడ్ పథకం కింద చెర్లోపల్లి లో ని 30 మంది ఎస్సీ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఏరువాక శాస్త్రవేత్త శ్రీమతి సంధ్యారాణి మాట్లాడుతూ వేరుశనగలు పంటలో మేలైన మరియు వివిధ రకాల రోగాలను తట్టుకొనే కొత్త రకాల గురించి తెలియజేయడం జరిగింది. వేరుశనగ పంట లో అధిక దిగుబడులు సాధించడానికి చేపట్టవలసిన, విత్తనం ఎంపిక నుండి పంట కోత వరకు చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర పురుగుల మందుల యాజమాన్యం, యాంత్రీకరణ, కలుపు నివారణ గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడానికి చేపట్టవలసిన విత్తన శుద్ధి, మొక్కల సాంద్రత, పూత సమయాల్లో జిప్సం వాడకం వల్ల కలిగే ఉపయోగాలు, పంట చుట్టూ జొన్న, మొక్క జొన్న పంటలు వాటి వాళ్ళు కలుగు ప్రయోజనాలు గురించి తెలియజేయడం జరిగింది.

మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు మరియు సేంద్రీయ సాగు విధానాలను రైతులకు తెలియజేయడం జరిగింది. అంతే కాకుండా వేరుశనగ మరియు ఇతర పంటలలో రైతుల సందేహాలకు సమాధానం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీమతి దీపిక ,వ్యవసాయ విస్తరణ అధికారిని శ్రీమతి లెస్మా మరియు రైతులు పాల్గొన్నారు.

# కిడ్నాపర్ల ఆట కట్టించిన శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు...

## ముగ్గురిని కిడ్నాప్ చేసిన కర్ణాటక ముఠా...

## రూ 11, లక్షల నగదు ఇచ్చిన..మరో ఐదు కోట్లు.. డిమాండ్.. జిల్లా ఎస్పీ నేతృత్వంలో పోలీస్ ఆపరేషన్...

## వివరాలు వెల్లడించిన శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్

## ఆపరేషన్ లో పాల్గొన్న పోలీస్ అధికారులు ,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ ..



మడకశిర స్వర్ణ సాగరం మార్చి 18

జిల్లా ఎస్పీ నేతృత్వంలో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కర్ణాటక ముఠా సభ్యుల నుండి ముగ్గురు వ్యక్తులను ప్రాణాలు కాపాడినట్లు జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ వెల్లడించారు.. కేసు వివరాలను ఇలా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మీడియా సమావేశంలో పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు తో కలిసి ఎస్పీ వివరాలను తెలియజేశారు.. ముద్దాయిలు :- సిద్దగంగప్ప, వయసు 39 సం,, లు తండ్రి. తిమ్మప్ప, తీగల కులం, హంత్రాస్ హళ్లి, పీవీసీ పైప్ వ్యాపారము, తుముకూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ1).రాజేష్.టి ఈ , వయసు 33 సం,, లు తండ్రి ఈరన్న, కుర్గిస్ కులం, వ్యాపారం, కుంబర గడిగె గ్రామం, సోమవారపేట తాలూక, కొడగు జిల్లా, కర్ణాటక రాష్ట్రం(ఏ2)ఎన్ .ప్రకాష్, వయసు 47 సం,, లు తండ్రి. నాగరాజు, వక్కలిగ కులం, హగాలగురి గ్రామం, సేంద్రియ పదార్థాల మార్కెటింగ్ వ్యాపారము, చిక్కబల్లాపూర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ3). దక్షిణ మూర్తి, వయసు 44 సం,, లు తండ్రి. శివరుద్రప్ప, లింగాయత్ కులం, కూలి, మార్కెట్ ఏరియా, తుమకూరు టౌన్ మరియు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ4). లక్ష్మన్న, వయసు 49 సం,, లు తండ్రి. సిద్దప్ప, తీగల కులం, వ్యవసాయం, మనేనయకన హళ్లి, కొరటగేరే తాలూక, తుమకూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ5). రఘు, వయసు 31 సం,, లు తండ్రి. నారాయణస్వామి, కురబ కులం, వ్యవసాయం, మంచేపల్లి, చిక్కబల్లాపూర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ6).అనిల్ కుమార్. హెచ్ఎం , వయసు 42 సం,, లు తండ్రి. మరిలింగయ్య, వక్కలిగ కులం, వ్యాపారం, డోర్ నెం.36,1స్ట్ మెయిన్ , 2అండ్ క్రాస్ , రాజరాజేశ్వరి నగర్, బెంగళూరు. కర్ణాటక రాష్ట్రం. (ఏ7). అరెస్టు తేదీ :- 17.03.2025 వ తేదీ సాయంత్రం 06.30 పీఎం గంటలకు అరెస్టు స్థలం :- కోడికొండ -శిరా హైవే(544-ఈ ) రోడ్డు ప్రక్కన, వ్యవసాయ మార్కెట్ దగ్గర, మడకశిర మండలం. స్వాదీనం చేసుకున్న వస్తువులు : 3 తుపాకులు, 7 తూటాలు 2 వాహనాలు ( టాటా నెక్సన్ , మారుతీ ఓమని వాన్ )కత్తి -1 4. క్యాష్ రూపాయలు . 1,50,000/- సెల్ ఫోన్స్ -7 కేసు పూర్వాపరాలు:- మడకశిర మండలం, బి టి పల్లి గ్రామానికి చెందిన అర్ .మను ఏ మనోహర్ అను అతను మధుగిరి తాలూక, పుట్టేనహళ్లి గ్రామం నందు అదృష్ట భైరవి అనే గుడిను కడుతూ అక్కడే నివసిస్తూ ఉండి అప్పుడప్పుడు అతని స్వంత గ్రామం కు అప్పడప్పుడు వచ్చి పోయేవాడని, ఇదే క్రమంలో పై తెలిపిన ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటుపడి, సులభముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గుప్త నిధులు తీయడం ద్వారా డబ్బులు సులభముగా సంపాదించవచ్చు అని మధుగిరి తాలూకా, పుట్టేనహళ్లి గ్రామం నందు అదృష్ట భైరవి అనే గుడిని కడుతున్న అర్ .మను ఏ మనోహర్ అను అతనికి ఎక్కువ మహిమలు ఉన్నాయని అతను అయితే గుప్త నిధులు తీయగలడని తెలుసుకొని ఇప్పటికీ 4 నెలల క్రితం పై తెలిపిన ముద్దాయిలు పుట్టేనహళ్లి గ్రామం, మధుగిరి తాలూకా నందు గల అదృష్ట భైరవి గుడి వద్దకు వచ్చి అర్ .మను ఏ మనోహర్ అను అతనిని కలిసి మాకు తెలిసిన వారి యొక్క పొలం నందు గుప్త నిధులు ఉండినవి అని వాటిని బయటకు తీసి అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పగా అందుకు అర్ .మను ఏ మనోహర్ అను అతను అందుకు ఒప్పుకోకపోగా ఈ విధంగా చేయడం తప్పు అని చెప్పినాడు. అంతట ముద్దాయిలు వారి పై నమ్మకం కలిగే విధంగా అర్ .మను ఏ మనోహర్ తో అదృష్ట భైరవి గుడి వద్ద పూజలు, సేవలు చేసుకొని ఉంటామని అతనిని నమ్మించి ఒప్పించినారు. అర్ .మను ఏ మనోహర్ అను అతను చిన్న వయసులోనే అదృష్ట భైరవి అనే పెద్ద గుడిను కడుతూ అక్కడ ఎక్కువ ఆస్తిని, ఫార్చునర్ కారు కలిగి ఉండగా అతని వద్ద డబ్బులు ఎక్కువగా ఉన్నాయి అనే ఉద్దేశ్యంతో అతనిని కిడ్నాప్ చేసి అతని వద్ద నుండి ఎక్కువ డబ్బులు సులభముగా సంపాదించవచ్చు అని పథకం ప్రకారం ప్రణాళికా రచించుకొని అర్ .మను ఏ మనోహర్ అను అతను 06.03.2025 వ తేదీ అతని స్వగ్రామ%శీ% మడకశిర మండలం, బి టి .పల్లి గ్రామానికి వెళ్ళగా పై తెలిపిన ముద్దాయిలు అక్కడికి వెళ్ళి అర్ .మను ఏ మనోహర్ ను అతనితో పాటు అతని డ్రైవరు మను ను, మనోహర్ అన్న రాకేశ్ ను ముద్దాయి -2(రాజేష్) యొక్క కారు టాటా నెక్సన్ నెం: కె ఏ 02 ఎమ్ టి 5172 లో వారిని కిడ్నాప్ చేసి అక్కడి నుండి బయలుదేరి మధుగిరి లో ఉన్న మనోహర్ యొక్క ఆఫీసు లోనికి వెళ్ళి %=%.మను ఏ మనోహర్ ను డబ్బులు ఇవ్వమని బెదిరించగ దానికి అతను ఒప్పుకోక పోగా, ముద్దాయి -2 తనతో ఉన్న తుపాకి తో అదృష్ట భైరవి గుడియొక్క ఆఫీసు నందు గల కిటికీ ద్వారా ఒక రౌండ్ కాల్పులు జరిపి వారిని బయభ్రాంతులకు గురి చేసి, ప్రాణభయం కలిగించి బలవంతంగా అక్కడి నుండి కర్ణాటక రాష్ట్రం, కొడుగు జిల్లా కు వారిని తీసుకొని వెళ్ళి అక్కడ పశ్చిమ కనుమాల్లోని కొండలలో ముద్దాయి రాజేష్ (ఎ -2) యొక్క ఏకాంత గృహం లో నిర్భందించి వారిని కట్టెలతో, ఐరన్ రాడ్ తో కొట్టి గాయపరిచి వారిని తుపాకులతో బెదిరించి డబ్బులు తీసుకురామన్నగా వారికి బయపడి అర్ .మను ఏ మనోహర్ అను అతని అసిస్టెంట్ రవి సహాయంతో. మను ఏ మనోహర్ యొక్క బంగారమును అమ్మి 11 లక్షల రూపాయలను ముద్దాయిలకు ఇచ్చినాడు. తరువాత రవి అను అతను ఆర్.మను ఏ మనోహర్ కు చెందిన ఫార్చునర్ కారు తీసుకొని అక్కడికి వెళ్ళగా ముద్దాయిలు రవిని, కారు ను కూడా వారితో పాటు బంధించినారు. తరువాత 13.3.2025 న మనోహర్ ఇచ్చిన డబ్బులు సరిపోనందున ఇంకా 5 కోట్లు డబ్బులు ఇవ్వాలని వారు ఒత్తిడి చేసి ఆర్.మను ఏ మనోహర్ ను బెదిరించి తనని విడుదల చేసి, మిగిలిన వారిని ఇరబండించుకొని, మనోహర్ ని తన ఆస్తిని అమ్మి అడిగిన మొత్తం డబ్బులు 4 రోజుల లోపల తీసుకొని రావాలని లేనిచో మనోహర్ యొక్క అన్నని, ఇతరులను చంపేస్తాము అని బెదిరించి మనోహర్ ని పంపగా, మనోహర్ 14.03.2023 వ తేదీ మధ్యానం అతని యొక్క గ్రామానికి వచ్చి జరిగిన విషయం వారి యొక్క తల్లిదండ్రులకు చెప్పి అక్కడి నుండి గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినాడు. గుడిబండ పిఎస్ ఎఫ్ సి ఆర్ కిడ్నాప్ మర్డర్ సి ఆర్ . %చీశీ. 23/2025 ఖ/o 140(2), 142, 351(2), తీ/ష% 3(5) బిఎన్ఎస్ గా కేసు నమోదు చేసినారు. కేసు వివరాలని ఎస్పి శ్రీ సత్యసాయి జిల్లా వారికి తెలుపగా వెంటనే ఎస్పి కేసు లో దుండగుల ఆయదీనంలో ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న ముగ్గురు వ్యక్తుల ప్రాణ రక్షణ దృష్ట్యా ఎస్పి స్వయం పర్యవేక్షణలో, డి.ఎస్.పి పెనుకొండ , వై .వెంకటేశ్వర్లు సమక్షంలో సీఐ మడకశిర సర్కిల్ ఎ రాజ్ కుమార్, గడిబండ పిఎస్ ఎస్ఐ రాజా కుల్లయ్యప్ప, రోళ్ల పిఎస్ ఎస్ఐ వీరంజనేయులు, స్పెషల్ ఫోర్స్ ఆర్ఎస్ఐ వీరన్న, ఇతర పోలీస్, టెక్నికల్ సిబ్బంది తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అనునిత్యం ముద్దాయిల కదళికలను పరిశీలిస్తూ, బందీలకు ప్రాణ హాని జరగకుండా, సమాయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, పకడ్బందీగా ప్రణాళికా వేసి పిర్యాది ద్వారా ముద్దాయిలను బందీలతో మడకశిర పట్టణ శివారుకి రమ్మనగా . 17.03.2025 న ముద్దాయిలు, బందీలతో 2 వహానాలలో, తుపాకులు ఇతర మారణాయుదాలతో ఆయుదాలతో వచ్చి పిర్యాది వద్ద నుండి డబ్బులు కొరకు కోడికొండ %-%శిరా హైవే రోడ్డు ప్రక్కన, వ్యవసాయ మార్కెట్ దగ్గర, మడకశిర పట్టణం వచ్చి ఉండగా, 17.03.2025 సాయంత్రం 06.30 న ఆయుదాలతో ఉన్నా ముద్దాయిలను, బందీలకు మరియు చుట్టుప్రక్కల వారికి ఎటువంటి ప్రాణ హాని జరగకుండా చాకచక్యంగా పట్టుకొని చేర లో ఉన్న 3 బాదితులను సురంక్షంగా విడిపించి 7 మంది ముద్దాయి లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మొత్తం 1,50,000/- రూపాయలు, 3 తుపాకులు, 7 తూటాలు, 2 వాహనాలను, 1 కత్తి మరియు 7 సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకొని గుడిబండ పిఎస్ కేసులో ఎస్పిచే అరెస్ట్ చేయడం అయినది. ముద్దాయిలను రాజశ్రీ జె ఎఫ్ సి ఎమ్ కోర్ట్ మడకశిర వారి ఎదుట హాజరు పరచడం జరుగుతుంది. కేసును ఛేదించడం లో దైర్య సాహసాలు ప్రదర్శించిన పెనుకొండ డి.ఎస్.పి వై .వెంకటేశ్వర్లు ని, మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ రాజ్ కుమార్ ని, గుడిబండ ఎస్సై రాజా కుల్లాయప్ప , రొల్ల పిఎస్ , ఎస్ ఐ వీరంజనేయులు, అర్ ఎస్సై వీరన్న, మరియు ఇతర పోలీస్, స్పెషల్ ఫోర్స్ సిబ్బంది, టెక్నికల్ టీం చంద్ర వారిని సత్యసాయి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వి .రత్న ఐపీఎస్ అభినందించి తగు నగదు బహుమతి, ప్రశంసా పత్రం లు అందజేశారు. విలేకరుల సమావేశంలో ఎస్పీ తో పాటు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, మడకశిర సిఐ రాజ్ కుమార్, ఎస్ బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, పాల్గొన్నారు.



# గూడూరును నెల్లూరులో కలపండి,

గూడూరు, మా ర్చి 18 తిరుపతి జిల్లా జిల్లా గూడూరు సాదుపేట సెంటర్లోని ఎస్సీ హాస్టల్లో ఆవరణలో ఏపీ ప్రజా కుల సంఘాల ఐక్యవేదిక మరియు అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్. ఫెడరేషన్ ద్వారా గూడూరుని నెల్లూరు జిల్లాలో కలపాలని లేదా గూడూరు నీజిల్లాగా ప్రకటించాలని కొరటం జరిగింది ఈ సమావేశంలో అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ షఫీ హారనె మాట్లాడుతూ గూడూరు నుంచి నెల్లూరుకు వెళ్లి రైతులు రెవెన్యూ పనులు సులభంగా చేసుకోవడానికి అవకాశం ఉండేదని ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను త్వరగా కలవటానీవీలువుండేదనీ ప్రజలకు చార్జీ భారం కూడా తగ్గుతుందని మైనింగ్ నిమ్మ వ్యాపారస్తులకు కూడా చాలా అనుకూలంగా ఉండేదని గత ప్రభుత్వంలో గూడూరు ని తిరుపతిలో జిల్లాలో కలిపినందున ప్రజలు మరియు ఉద్యోగస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారని కావున తక్షణం రాష్ట్ర ప్రభుత్వం గూడూరుని నెల్లూరులో కలపాలని 2025 డిసెంబర్ 31 లోపలగూడూరునీ నెల్లూరులో కలపకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామనిషఫీ డిమాండ్ చేశారు ఏపీ ప్రజా కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎల్వి సుబ్బయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం గూడూరుని తిరుపతి జిల్లాలో కలిపినందున ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు విద్యార్థులు

నాన ఇబ్బందుల్లో పడుతున్నారని గూడూరు నుంచి తిరుపతికి ఆర్టీసీ బస్సుకి 150 రూపాయలు చార్జి అవుతుందని పోవడానికి రావటానికి 150రూపాయిలు ఆటోవాళ్లు ప్రభుత్వ కార్యాలయానికి ప్రజలు వెళ్లాలంటే 150 డిమాండ్ చేస్తున్నారని ఒక్కొక్కరికి చాల ఖర్చులు



అవుతున్నాయని మొత్తం ఖర్చు ?1000 వెయ్యి రూపాయలు దాకా అవుతుందని నేటి తెలుగుదేశం ప్రభుత్వం గూడూరు నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే సునీల్ కుమార్ గారు గూడూరు నీనెల్లూరులో జిల్లాలో కలుపుతామని శాసనసభ సమావేశంలో లో కూడా మాట్లాడటం జరిగింది కానీ ఇంతవరకు అమలు నోచుకోలేదని గౌరవ గూడూరు ఎమ్మెల్యే గారు దయవుంచి గూడూరు నెల్లూరు జిల్లాలో

కలిపి ప్రజలను అటు ఉద్యోగుస్తులను విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న వారు ఏపీ ప్రజా. కుల సంఘాల ఐక్య వేదిక

రాష్ట్ర అధ్యక్షుడు యలె. వి సుబ్బయ్య. ప్రజాకుల సంఘాల కార్యదర్శి మంగల్పూరు గురునాథం ప్రజా కులసంఘాల ఉపాధ్యక్షులు తిరగాబతిన శేషయ్య గౌడు అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్. సర్దారెషపిహారనె. మరియు స్టూడెంట్ జీవన్. మహేష్. మనోహర్. గోవర్ధన్ .సాయి శ్రీనివాస్. గంగాధరు.సాయి మోహన్, సంతోష్. అశోక్. జాను పాల్గొనడం జరిగింది

## దిల్ రుబా దెబ్బకు 'కె ర్యాంప్' చెకింగ్



ఇటీవలే విడుదలైన దిల్ రుబా కిరణ్ అబ్బవరంకు పెద్ద షాకే ఇచ్చింది. ముందు రోజు సాయంత్రం ప్రీమియర్ షో నుంచే నెగటివ్ టాక్ బయటికి వచ్చేయడంతో వాస్తవాన్ని అర్థం చేసుకున్న టీమ్ ఆ తర్వాత అనవసర ఆర్భాటాలు, బాణాసంచా కాల్చుడాలు లాంటివి చేయకుండా సైలెంట్ అయిపోయింది. కనీసం పది కోట్లయినా వసూలు చేస్తుందనుకుంటే అందులో సగం కూడా తేలేని పరిస్థితి ఉండటంతో దాని ప్రభావం మార్కెట్ మీద ఎంత ఉంటుందనే దాని గురించి తర్వాతి నిర్మాతలు ఆందోళన చెందడం సహజం. నెక్స్ట్ నిర్మాణంలో ఉన్నది కె ర్యాంప్. ఇటీవలే అఫీషియల్ గా ప్రకటించారు. కేరళ కాలేజీ బ్యాక్ డ్రాప్ లో మంచి యూత్ ఫుల్ కంటెంట్ తో క్రేజీ రొమాన్స్ కూడా దట్టించారని దీని గురించి ఇన్ సైడ్ టాక్ ఉంది. రెగ్యులర్ షూటింగ్ ఇంకా వెళ్ళలేదు కానీ డిస్కషన్స్ లో ఉన్నవాళ్లు చెప్పిన దాని ప్రకారం ఓ రేంజ్ హాస్యం రాసుకున్నారట. లిప్ లాక్ కిస్సులు వగైరాలు కూడా ఉన్నాయట. అయితే దిల్ రుబా ఫలితం చూసిన కె ర్యాంప్ మరోసారి స్క్రిప్ట్ ని వడబోసి ఏమైనా పొరపాట్లు ఉన్నాయేమో సరిచూసుకునే పనిలో పడ్డట్టు సమాచారం. ఎంత యూత్ ని టార్గెట్ చేసుకున్నా వాళ్లకు నచ్చే విధంగా నెరేషన్ లేకపోతే ఏమవుతుందో దిల్ రుబా నిరూపించేసింది కాబట్టే ఈ జాగ్రత్త అవసరం.

## ఓటీటీలోకి లేటెస్ట్ సూపర్ హిట్ సినిమా..

లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ నటించిన తాజా చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'. అశ్వత్ మారిముత్తు తెరకెక్కించిన ఈ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లో . అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఫిబ్రవరి 21న తమిళంతో పాటు తెలుగులోనూ ఒకే సారి థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ముఖ్యంగా యూత్ ను ఈ మూవీ బాగా ఆకట్టుకుంది. ప్రదీప్ రంగనాథన్ తన యాక్టింగ్ తో మరోసారి అదరగొట్టాడు. అనుపమా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తన స్క్రీన్ ప్రజెన్స్ తో మరోసారి ఆడియెన్స్ ను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాతో కుర్రకారు కొత్త క్రష్ గా మారిపోయింది కయాదు లోహర్. డైరెక్టర్ శంకర్, బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ లాంటి ప్రముఖులు సైతం రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మూవీపై ప్రశంసలు కురిపించారు.





## బోల్డ్ హీరోయిన్‌గా సూపర్ క్రేజ్

ఈ క్యూటీ ఒకప్పుడు టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్. ఇప్పుడు కూడా సినిమాల్లో నటిస్తుందనుకోండి.. కానీ.. ఆ క్రేజ్ లేదు. అందం, ట్యాలెంట్ ఉన్న ఈ అమ్మడు ఒకప్పుడు బాగా సెన్సేషన్ అయ్యింది. కానీ రాను రాను సినిమా అవకాశాలు తగ్గిపోయాయి. ఒకప్పుడు తన సినిమాలతో అరకోటికి పైగా సంపాదించిన ఈ అందాల తార ఇప్పుడు కేవలం టాక్ షోలకే పరిమితమైంది. అప్పట్లో బోల్డ్ పాత్రలతో అలరించిన ఈ అందాల తార ఇప్పుడు బోల్డ్ కామెంట్స్ తో తరచూ వార్తల్లో నిలుస్తోంది. తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ లోనూ సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ మరెవరో కాదు తేజస్వి మదివాడ. ఇది ఆమె చిన్ననాటి ఫొటో. సినిమాల్లో ఎప్పుడు అల్లరిగా, చలాకీగా కనిపించే ఈ అందాల తార జీవితంలో ఎన్నో కష్టాలున్నాయి. తల్లి చిన్నప్పుడే చనిపోయింది. తండ్రి మందుకు బానిసయ్యాడు. దీంతో ఇంటి నుంచి బయటకు వచ్చి అనాథాశ్రమంలో పెరిగింది. ఎన్నో ఇబ్బందులు పడి చదువు కొనసాగింది. రెండేళ్లపాటు లంచ్ టైంలో పానీపూరి తిని కడుపు నింపుకున్నానంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది తేజస్వి. కాగా జర్నలిజం చదివిన ఈ ముద్దుగుమ్మ నటనపట్ల ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది.మహేశ్ బాబు నటించిన సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో ఈ భామకు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత ఆర్జీవీ తెరకెక్కించిన ఐస్ క్రీమ్ సినిమాలో సోలో హీరోయిన్ గా నటించింది. అయితే తన కెరీర్ లో ఎక్కువగా సెకెండ్ లీడ్ పాత్రలనే పోషించింది తేజస్వి. అందులోనూ చాలా వరకు బోల్డ్ పాత్రలే. అలాగనీ ఈ సొగసరి ఆదాయం తక్కువేమీ కాదు. ఇన్ స్టా గ్రామ్ లో ఒక పోస్ట్ పెడితే లక్షల రూపాయలు వచ్చేవని ఒక సందర్భంలో చెప్పుకొచ్చింది తేజస్వి. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. అంతా తలకిందులైంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ కేవలం టాక్ షోలకే పరిమితమైంది.



## చిరంజీవితో అనిల్ రావిపూడి మాస్టర్ ప్లాన్!

సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి మెగాస్టార్ చిరంజీవితో ఓ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ ఇంకా సెట్‌పైకి వెల్లలేదు కానీ.. అనిల్ మాత్రం అప్పుడే ప్రమోషన్స్ మొదలెట్టేశాడు. సంక్రాంతికి వస్తున్నాం ప్రమోషన్స్‌లోనే చిరు సినిమాను అధికారికంగా ప్రకటించాడు. ఈ కథ కూడా కామెడీ పంథాలోనే సాగుతుందని హింట్ ఇచ్చేశాడు. అనిల్ రావిపూడి బలమే కామెడీ.. ఇక చిరంజీవి కామెడి టైమింగ్ గురించి అందరికి తెలిసిందే. వీరిద్దరు కలిసి ఓ కామెడీ సినిమా చేస్తున్నారంటే..దానిపై కచ్చితంగా భారీ అంచనాలు ఉంటాయి. ఆ అంచనాలకు తగ్గట్టే స్క్రిప్ట్ రెడీ చేస్తున్నాడట అనిల్. ఈ సినిమాలో చిరంజీవిని సరికొత్తగా చూపించబోతున్నారట. అలాగే కథలో కూడా కొత్తదనం ఉండేలా ప్లాన్ చేస్తున్నాడట. చిరు మూవీ అనగానే.. డూయెట్లు, లవ్‌ట్రాక్ మస్ట్. కానీ అనిల్ వాటి జోలికి వెళ్లడం లేదట. చిరంజీవిని కంప్లీట్ ఫ్యామిలీమెన్‌గా చూపించబోతున్నారట. చిరంజీవి వయసు తగ్గట్టుగానే పాత్రను రాసుకున్నారట. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇంద్ర తర్వాత చిరంజీవి రాయలసీమ నేపథ్యంలో సినిమా చేయలేదు. ఇంద్రలో కూడా సీమ యాసను పూర్తిగా వాడలేదు. కానీ ఈచిత్రంలో చిరంజీవి పూర్తిగా రాయలసీమ యాసలోనే మాట్లాడతారట. డైలాగుల విషయంలోనూ అనిల్ జాగ్రత్త పడుతున్నారట. ఇక ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రలకు భూమిక, మృణాల్ ఠాకుర్‌లను ఎంపిక చేసినట్లు టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.